# నేటిధాత్రి
నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మంగళవారం 14-05-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 38 రూ॥ 6.00










# మునిగేదెవరు?
# తేలేదెవరు!?


Pac solutions MUMBAI


**సహజంగా ఓటర్లు బారులు తీరితే ప్రభుత్వ అనుకూలతకు నిదర్శనం.**

తెలంగాణ ఓటరు ఎటు వైపు! ఆంధ్రప్రదేశ్ ఓటరు ఎటు వైపు మొగ్గు!

ఓటర్లు పోటెత్తితే ఎవరికి లాభం! పోలింగ్ సరళిలో ఈసారి వైవిధ్యం.

**పెద్ద ఎత్తున జరిగిన పోలింగ్‌లో ఆంతర్యం?**

**ఓటింగ్ శాతం తగ్గితే ప్రతిపక్షాలకు బలం.**

**50 శాతం దాటితే అన్ని పార్టీల ఆశలు సజీవం.**

దేశంలో ఓటింగ్ శాతం తగ్గింది. తెలుగు రాష్ట్రాలలో పెరిగింది.

అది అధికార పార్టీలకు అనుకూలమా! ప్రతికూలమా!!.




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


## రేపటి మీ నేటిధాత్రిలో ఎక్స్‌క్లూజివ్ గా

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటి ధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY




మంగళవారం 14-05-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 38 రూ॥ 6.00

# ప్రశాంతంగా తెలంగాణలో పోలింగ్



కుటుంబ సభ్యుల తో ఓటు హక్కును వినియోగించుకున్న సీఎం రేవంత్ రెడ్డి





## 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్



ఓటు హక్కును వినియోగించుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



చింతమడకలో ఓటేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దంపతులు



ఓటు హక్కు వినియోగించుకున్న నేటిధాత్రి చైర్మన్ కట్టా రాఘవేంద్రరావు



ఓటు హక్కు వినియోగించుకున్న నేటిధాత్రి డైరెక్టర్ కట్టా ఫణిధాత్రి



ఓటు హక్కు వినియోగించుకున్న నేటిధాత్రి డైరెక్టర్ కట్టా శివసుబ్రహ్మణ్యం



కుటుంబ సభ్యుల తో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి హరీష్‌రావు

## రాష్ట్రంలో ముగిసిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. పలు పోలింగ్ కేంద్రాల్లో 6 గంటలలోపు నిల్చున్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పిస్తున్నారు. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్ నమోదైంది. 65 శాతం దాకా పోలింగ్ నమోదయ్యే అవకాశం ఉంది. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు కూడా పోలింగ్ ప్రక్రియ ముగిసింది.

తెలంగాణలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసింది. సాయంత్రం 4 గంటలకు క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పిస్తున్నారు. మిగిలిన 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ కొనసాగనుంది. మహబూబాబాద్, పెద్దపల్లి, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని సమస్యాత్మకమైన 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై.. సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లెందు, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియ ముగిసింది.



ఓటు హక్కును వినియోగించుకున్న తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి



కుటుంబ సభ్యుల తో ఓటు హక్కును వినియోగించుకున్న హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి జి హెచ్ ఎం సి కమిషనర్ రోనాల్డ్ రోస్



ఓటు హక్కు వినియోగించుకున్న సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్



కుటుంబ సమేతంగా ఖమ్మంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్



ఓటు హక్కు వినియోగించుకున్న తెలంగాణ సిఐడి చీఫ్ శిఖా గోయల్.



ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు



ఓటు హక్కు నిశ్శబ్ద విప్లవానికి నాంది : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



జూబ్లీహిల్స్ ఓబుల్ రెడ్డి స్కూల్ పోలింగ్ బూత్ నంబర్ 150 లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న ఫైనాన్సు శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
14-05-2024 మంగళవారం

## ఓటు హక్కు వినియోగించుకున్న జెడ్పీటీసి కుటుంబ సభ్యులు

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో జెడ్పిటిసి మంజుల లింగారెడ్డి తన కుటుంబ సభ్యులతో వచ్చి పార్లమెంట్ ఎన్నికల్లో సొంత గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు



## ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**జైపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంట గ్రామపంచాయతీలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విజయవంతంగా తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అమూల్యమైన ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని రాబోయే ఐదు సంవత్సరాల దేశ భవిష్యత్తును నిర్ణయించే ఈ ఓటు హక్కుని బాగా ఆలోచించి సరైన సమయంలో ఎన్నికల కేంద్రానికి చేరుకొని ఓటువేసి తప్పకుండా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని తెలిపారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ సమన్వయం పాటించి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్నినిపోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి
- మాదాపూర్ లో ఓటు హక్కు వినియోగించుకున్న రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, నేటిధాత్రి:**

జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. నిని సోమవారం హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ బూత్ లలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఆయా రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని, అక్కడక్కడ కొన్ని పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ సమయంలో కొన్ని సమస్యలు తలెత్తాయని, వెంటనే వాటిని సంబంధిత ఇంజనీర్స్ తో సరి చేయడం జరిగిందని తెలిపారు. నినినిసోమవారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి మొఘల్ పుర హరి బౌలి రైఫాయం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. నినినిమాదాపూర్ లోని వెంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ కాలేజీలోని పోలింగ్ కేంద్రం లో రోనాల్డ్ రోస్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ని నిని అనంతరం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో (జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో) ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి ఎన్నికల ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా మానిటరింగ్ చేశారు. తన దృష్టికి వచ్చే అంశాలపై అధికారులను అప్రమత్తం చేశారు. ని నినిఓటరు హెల్ప్ లైన్ ఫిర్యాదు కేంద్రాన్ని, ఎం సి సి కేంద్రంలో సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఫిర్యాదులు వచ్చాయా అంటూ ఆరా తీశారు. ఆయా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సాఫీగా జరిగిందని డి ఈ ఓ వివరించారు. నినినిజిల్లాలో సికింద్రాబాద్, హైదరాబాద్, పార్లమెంట్ కు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల జరిగాయి. మొత్తం జిల్లాలో 3986 పోలింగ్ కేంద్రాల్లో 45 లక్షల 91 వేల 201 ఓట్లు కలరు. అందులో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో 1944 పోలింగ్ కేంద్రాల్లో 22,17,9054 ఓటర్లు, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో 1810 పోలింగ్ కేంద్రాల్లో 21,20,401 ఓటర్లు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో 232 పోలింగ్ కేంద్రాల్లో 2,53,706 ఓటర్లు కలరు. మే 13 న ఓటింగ్ సందర్భంగా హైదరాబాద్ నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు అందిన సమాచారం మేరకు 39.17శాతం, సికింద్రాబాద్ పార్లమెంట్ లో 42.48శాతం, కంటోన్మెంట్ నియోజకవర్గం 47.88శాతం ఓట్లు నమోదయ్యాయి పూర్తి సమాచారం రాత్రి వరకు వచ్చే అవకాశం కలదు. నినినిపోలింగ్ పూర్తయిన తర్వాత ఈ వి ఏం లతో పాటు పోలింగ్ సిబ్బంది ఆ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ వద్ద కు పూర్తి బందోబస్తు తో సెక్టర్ ఆఫీసర్ తో కసి క్షేమంగా చేరుకున్నారు. అక్కడ పొలైన ఓట్ల పూర్తి సమాచారంతో సెక్టార్ వారీగా ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద తీసుకొని ఎన్నికల నియమావళి ప్రకారం గా నివేదిక అందించిన తర్వాత ఇంటికి వెళ్లేందుకు ఏర్పాటుచేసిన ఉచిత బస్సు సౌకర్యం ను కల్పించారు. దాంతో పాటు పోంగ్ అధికారులకు డి ఆర్ సి సెంటర్ వద్ద భోజన వసతి కల్పించారు.





## కలవర పెడుతున్న క్రాస్ ఓటింగ్

- అయోమయంలో బడా నాయకులు

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**

బీఆర్ఎస్,కాంగ్రెస్ లను కలవరపెడుతున్న క్రాస్ ఓటింగ్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో "చే"జారనున్న రెండు స్థానాలు? లెక్కలేనన్ని హామీలిచ్చినా, లారీలకొద్ది కందువాలు కప్పినా గెలుస్తామన్న క్లారిటీ, కాన్ఫిడెన్స్ రావట్లే? కోట్లు పంచినా ఓట్లు వస్తాయో? రావేమోనని బెంగ, బడా లీడర్లా లో ఓడిపోతామన్న భయం- క్రిందిస్థాయి క్యాడర్ లో వెంటాడుతున్న అయోమయం లిక్కర్ పంచినా, ప్యాకెట్లు తడిపినా జాక్పాట్ "చే"????జారి పోనున్నాదా? కారుకు కెసిఆర్ రీ కండిషన్ రిపేర్ తో కొంచెం పెరిగిన జోరు బుద్ధిబలం,మందబలం,అర్థం బలం అక్కరకొచ్చేనా? సామ,దానబేధ,దండోపాయాలు వాడినా గెలుపు సంఖ్య(మ్యాజిక్ ఫిగర్) దాటదేమోనన్న దడ కల్వకుర్తిలోనే చెల్లని చల్లా-పాలమూరుకు పనికేరాడంటున్న హిందూజనం వంశీకీ ఎనుముల, ఎమ్మెల్యేలు వంతపాడినా పంతం నెగ్గనివ్వని నిశబ్ద విప్లవకారులు-రోజుకో రంగుబిపూటకోహంగులు మార్చుతున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రాజకీయాలు,చదరంగంలో కింగ్ మేకర్లుగా మారనున్న యువతరంగం అధికారపార్టీ పాచికలు పారనివ్వని పాలమూరు ఓటర్లు- నాగర్ కర్నూల్ లో మల్లు దిల్లుకు ముల్లులా గుచ్చుకోనున్న మోది మేనియా

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండ`లం దామగ్నపూర్ గ్రామం 186 వ బూత్ లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) కుటుంబ సభ్యులతో కలసి క్యూ లైన్ లో నిల్చుని ఓటు హక్కు వినియోగించుకున్నరు. అనంతరం మీడియాతో జియంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.



## గణపురంలో ఓటు హక్కును వినియోగించుకున్న యువతీ యువకులు

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో తాజా మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ తన ఓటును వినియోగించుకున్నారు వీరితో పాటు మరి కొంతమంది యువతి యువకులు తమ ఓటు ఇంకు గుర్తు అటువంటి ఏలును చూపుతూ వారు కేరింతలు కొట్టారు ఓటు ఒక ఆయుధమని అలాంటి ఓటును ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు



## దేశం కోసం కదలండి దేశం కోసం తరలండి

- బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పాలమూరు జిల్లా కేంద్రం, టీచర్స్ కాలనీ బూత్ నంబర్ 113లో ఓటు హక్కును వినియోగించుకున్న పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీకే. అరుణ, ఆమె మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని దేశం కోసం ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రానికి తరలి వెళ్లి. తమ ఓటు హక్కు వినియోగంతో ప్రజాస్వామ్యం వర్ధిల్లేలా చేయండి అని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికలు



**గణపురం, నేటిధాత్రి:**

గణపురం మండలం కేంద్రంలో పార్లమెంటు ఎలక్షన్ ప్రశాంతంగా జరిగాయిఈ ఎలక్షన్లో బందోబస్తు ఎస్సై సాంబమూర్తి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది ఎలక్షన్ సందర్భంగా గణపురం గ్రామంలో 8 బూతులలో కలిపి ఓటర్ శాతం మొత్తం 57% నమోదు జరిగింది ఎమ్మెల్యే ఓట్లతో పోలిస్తే ఎంపీ ఎలక్షన్లో ఓటర్ శాతం తగ్గింది

## ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్న మున్సిపల్ చైర్మన్

**రామయంపేట మెదక్), నేటిధాత్రి:** రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ సౌమ్య. దంపతులు రామయంపేటలో ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం రామయంపేటలో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐదేళ్ల కొక్కసారి వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆలోచించి ఓటు వేయాలని పేర్కొన్నారు.



## కలెక్టర్( ఎన్నికల అధికారి ), ఏ. ఓ కి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు

**సిరిసిల్ల, (నేటిధాత్రి):** సిరిసిల్ల నియోజకవర్గం వీర్నపల్లి మండలంలో నిన్న అనగా 12 /5/3024 ఆదివారం ఉదయం నుండి 13/05/2023 మధ్యాహ్నం వరకు ఉద్దేశపూర్వకంగా కొంత మంది వ్యక్తులు విద్యుత్ అంతరాయం కలిగించారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. మండల ప్రజలకు ఇబ్బంది కలిగించి త్రాగునీరు రాకుండా ప్రజలను కష్టాలకు గురిచేసారని, అన్నారు. అధికార కాంగ్రెస్ ఓటు వేస్తే కరెంటు పరిస్థితి ఇలానే ఉంటదనీ, నీళ్లు కూడా త్రాగడానికి దొరకవని ఈ తంతు బిఆర్ఎస్ నాయకుల ప్రోత్బలం తో అధికారులు కరెంటు తీసేసి ఉద్దేశపూర్వకంగా మండల ప్రజలకు ఉదయం త్రాగునీరు కు ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని ఇందుకు బాధ్యులైన అధికారులను సిబ్బందిని సస్పెండ్ చేసి దీనికి కారకులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఎన్నికల అధికారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సంగీతం శ్రీనివాస్ పిసిసి కోఆర్డినేటర్... నాగుల సత్యనారాయణ గౌడ్ పిసిసి మెంబర్.. చొప్పదండి ప్రకాష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు... కాసర్ల రాజు పట్టణ కార్యదర్శి... తదితరులు పాల్గొన్నారు



## ఓటు హక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:** మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జడ్చర్ల నియోజక వర్గం నవాబుపేట మండలం గురుకుంట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి నవాబుపేట మండలం నాయకులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కెసిఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేక పోతున్నారని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారనిధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టినటువంటి హామీలను ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని వారు అన్నారు.






## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ



**తంగళ్ళపల్లి నేటిధాత్రి:**

తంగళ్ళపల్లి మండలలో తంగళ్ళపల్లి నేరెళ్ల జిల్లెల్ల గ్రామాలను సందర్శించిన జిల్లా ఎస్పీ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బందోబస్తు సందర్భంగా మండలంలో పలు గ్రామాలను సందర్శించి బందోబస్తు ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ఎలాంటి ఆ మంచినీయ సంఘటన జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరగాలని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించి మండలంలో పలు కేంద్రాలను సందర్శించారు

## ఓటర్లకి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించిన సబ్ ఇన్స్పెక్టర్



**ములుగు, నేటిదాత్రి:**

లోక్ సభ ఎన్నికలలో భాగంగా ములుగు జిల్లా పత్తిపల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి చాలామంది ప్రజలు ఓటు వేయడానికి రావడంతో ఓటర్లందరినీ వారి వారి కేంద్రాలకు పంపించి ప్రతి ఒక్క ఓటర్లను కూడా ప్రశాంతంగా ఉండాలని చెప్పి ఓటర్లందరూ కూడా పోలీసులకు మరియు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి సహకరించాలని ములుగు ఎస్సై వెంకటేశ్వర్ ప్రజలందరికీ చెప్పడం జరిగింది. ఓటర్లకు ఏమైనా సమస్య ఉంటే నాకు తెలియజేయండి అంటూ ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎవరు కూడా అసహనానికి గురికా వద్దని వృద్ధులను,వికలాంగులను గుర్తించి వారికి కావలసిన ఆహార నియమాలని ఎస్ఐ వెంకటేశ్వర్ సమకూర్చారు ఓటర్లు క్యూలో నిలబడేలా ఏర్పాట్లు చేసి భారీ బందోబస్తు మధ్యలో పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేశారు. ప్రజా ఓటర్లు అందరూ కూడా ఎస్సైని మరియు పోలీసులని ఎన్నికల సిబ్బందిని అభినందించారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
14-05-2024 మంగళవారం

## ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు



**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల మండలంలోని మల్ళక్కపేట గ్రామంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం రోజున మల్లక్క పేట లోని స్థానిక ప్రాథమికొన్నాతా పాటశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన పరకాల ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు. అనంతరం స్థానిక అధికారులతో మాట్లాడి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి




**నల్లబెల్లి, నేటిధాత్రి:**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నర్సంపేట మాజీఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామం నల్లబెల్లి మండల కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలోని ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు వేయాలని కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలకు గురైన ప్రజలు ఇప్పుడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ మళ్లీ మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సరళిలో ప్రతి గ్రామంలో ఆధిపత్యం కారుగుర్తుకే ఉంటుందని ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీనే భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.

# జోరుగా సాగిన పోలింగ్



- ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి
- 22వ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సందడి
- పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మట్వాడ సీఐ గోపి
- మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న విద్యార్థిని లింగంపల్లి నందిని



**నేటిధాత్రి, వరంగల్ :**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, వరంగల్ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లో పోలింగ్ జోరుగా కొనసాగింది. డివిజన్ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాల్లో జనాలు ఉదయం నుండే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బస్వరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంతో ప్రజలను తమ ఇంటి నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించారు. డివిజన్ పరిధిలోని ప్రజలందరూ ఎండను సైతం లెక్క చేయకుండా పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. 22వ డివిజన్లో ఎక్కువ మంది కాంగ్రెస్ వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

## మెజారిటీ ఓట్లతో కాంగ్రెస్ పార్టీ విజయం

### ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, నేటిధాత్రి :**
జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అధిక మెజారిటీతో విజయం ఖాయం అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన సతీమణితో కలిసి స్వగ్రామం చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కు నర్సంపేట నియోజకవర్గంలో తనకంటే ఎక్కువ మెజారిటీ ఓట్లతో గెలుపును ప్రజలు సహకరించారని అన్నారు. ఎలక్షన్ కోడ్ కారణంగా కొన్ని హామీలను అమలుపరచలేకపోయారని, ఎలక్షన్ల అనంత రం ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు పరుస్తామని చెప్పారు. రాష్ట్రంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 9 నుండి 10 ఎంపీ సీట్లు వస్తాయని దొంతి మాధవరెడ్డి తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెక్కల కష్టం వర్షార్పణం..

- కన్నీటి పర్యంతమవుతున్న అన్నదాతలు
- తడిచిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలి



**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలంలో పలు గ్రామాల్లో అకాల వర్షం వల్ల రైతన్నలు బెంబేలు. అకాల వర్షంతో భారీగాపంట నష్టం అయింది. తద్వారా అన్న దాతలు విలవిల పోతున్నారు వేలాది ఎకరాల్లో పంటలు నీటిపాలు కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలంటే రైతన్నలు వేడుకుంటున్నారు ఈదురు గాలులతో వాన రైతులకు కడగండ్లు మిగిల్చాయి వేలాదికరాల్లో పంటలు దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో పరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. మండల కేంద్రంలోని గ్రామాల్లో అకాల వర్షానికి నీటమునిగిన వరి చేనులు ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ఆరబోస్తున్న ధాన్యం వసంతాపూర్ గంగిరేనిగూడెం సూర్య నాయక్ గ్రామాల్లో ఆరబోసిన ధాన్యం అకాల వర్షానికి తడిచి ముద్దయింది. ఇక కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది పలుచోట్ల కవర్లను కప్పి అన్నదాతలు కాపాడుకునే ప్రయత్నం చేశారు కానీ రెక్కల కష్టం వర్షార్పణం జరిగింది. వర్ష కావడంతో అన్నదాతలు కలత చెందారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

### ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, నేటిధాత్రి:**
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర మాజీ సివిల్ సప్లై చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నేత, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట డివిజన్ పరిధిలోని నల్లబెల్లి,దుగ్గొండి,ఖానాపూర్,చెన్నారావుపేట, నెక్కొండ,నర్సంపేట రూరల్,మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో, వార్డుల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు. అలాగే తన స్వగ్రామం నల్లబెల్లి మండల కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ నియోజవర్గంలోని ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోరినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో గతంలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు ప్రజలు ఓట్లు వేశారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలకు గురైన ప్రజలు ఇప్పుడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ మళ్లీ మోసపోకుండా జాగ్రత్తలు పడ్డారని తెలిపారు. ఎన్నికల సరళిలో ప్రతి గ్రామంలో ఆధిపత్యం కారుగుర్తుకే ఉంటుందని పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీనే భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని, పోలింగ్ సరళి కూడా బిఆర్ఎస్ వైపే ఏకపక్షంగా ఉంటుందని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,ఎంపిపి లు,జెడ్పీటీసీలు,ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ట్రాన్స్‌జెండర్స్



**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 172 పోలింగ్ బూత్‌లో ట్రాన్స్‌జెండర్స్ నియోజకవర్గ ఇంచార్జ్ గుగులోతు రాధా నాయక్ ఓటు వేసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా రాధా మాట్లాడుతూ ఓటు అనేది ప్రజల చేతిలో ఒక ఆయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రాన్స్‌జెండర్స్ ఓటు వేసి అదర్శంగా నిలిచారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న డాక్టర్ వినోద్ కుమార్



**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలోని మల్లక్కపేట గ్రామంలో భూపాలపల్లిలో డాక్టర్ వృత్తిని నిర్వర్తిస్తున్న డాక్టర్ వినోద్ కుమార్ తిక్క తన ఓటు హక్కును స్వగ్రామంలో వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన తమ హక్కును ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఎవరు మంచిచేసే నాయకుడో కేవలం ఓటు ద్వారానే ఎన్నుకోవచ్చునని ఆయన అన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, నేటిధాత్రి :**
సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హన్మకొండ టీచర్స్ కాలనీ ఫెజ్ - 1 లోని కమ్యూనిటీ హాల్లో కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ....రాష్ట్ర ప్రజలందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోంచుకోవాలని కోరారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు విచక్షణతో అలోచించి అవినీతి రహిత పాలన అందించే వారికీ మీ అమూల్యమైన ఓటు వేయాలని తెలిపారు. భారత దేశ ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవలన్న, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలన్న, రాబోయే రోజులలో భవిష్యత్ బాగుండాలన్న ప్రజలు, యువకులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అకాల వర్షం తడిసి ముద్ద యిన ధాన్యం





**శాయంపేట, నేటిధాత్రి :**
మండలంలోని పలు గ్రామాల్లో వర్ష బీభత్సం సృష్టించింది అకాల వర్షం అన్నదాతలను ఆగమాగం చేసింది పంట చేతికొచ్చే దశలో ఈదురు గాలులతో వర్షం పడి నష్టాన్ని మిగిల్చింది. పలుచోట్ల ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడి తీవ్ర నష్టం తోపాటు గాలి దుమారంలో టా ర్పలిన్ కప్పిన గాలి తాకిడికి కొట్టుకుపోయి తడిసిన ధాన్యం చూసి రైతులు లబోదిబో మంటున్నారు మరిచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రంలోకి వరదనీరు చేయడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వరి ధాన్యం బస్తాలు తడవడంతో కన్నీటి పర్యంతం అవుతున్నారు కాబట్టి తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేసి అన్నదాతను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి



**నర్సంపేట, నేటిధాత్రి:**
పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తన ఓటు హక్కును వినయోగించుకున్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత అధికార పార్టీ పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే తన స్వగ్రామం నర్సంపేట డివిజన్ దుగ్గొండి మండలంలోని కేశవాపురం గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రంలో 6 గ్యారంటీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అదే తరహాలో 5 గ్యారంటీలతో దేశంలో అమలు చేయాలని ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట నాయకులు పెంచాల సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట , నేటిధాత్రి :**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం వర్ధన్నపేట పట్టణం కేంద్రంలోని 203 బూత్‌లోని పుస్కోస్ స్కూల్‌లో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకుని %ణతీ% బాబా సాహెబ్ అంబేద్కర్ గారు మనకు ఇచ్చిన శక్తివంతమైన ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకుని ప్రజాస్వామ్యాన్ని మరియు భారత దేశాన్ని పరిరక్షించే సమర్థమైన ప్రభుత్వ ఏర్పాటుకు తోడ్పడుతూ ఈ ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్.

## మొదటిసారి ఓటేసేన యువతులు





**నెక్కొండ, నేటిధాత్రి:**
మొదటిసారిగా ఓటు హక్కు రావడంతో ఎంత ఉత్సాహంగా ఆనందంగా నెక్కొండ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ లో ఓటు వేసిన యువతులు మెరుగు వెన్నెల, పేరాల పావని, ఇరువురు యువతులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎన్నికల సంఘం మాకు ఓటు హక్కు కల్పించిందని ఓటు వేయడం చాలా సంతోషంగా ఉందని భావి తరాలను ప్రభావితం చేసే వారికి రక్షణగా ఉండే వ్యక్తులను ఎంపిక చేసుకోవడం కోసం మేము ఓటు వేశామని మేము ఎన్ని ఆశలతో వేశామొ గెలిచిన వ్యక్తులు కూడా మమ్మల్ని ఓటర్లందరినీ, ప్రజలకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని యువతులు అన్నారు.

## ఈదురు గాలులు...వర్ష బీభత్సం

- గాలికి లేచిన ఇండ్ల పై కప్పులు
- ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుల వినతి





**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో ఓవైపు ఎండలు మండుతుండగా ఆదివారం చీకటిమయం రాత్రి ఈదురు గాలులు ఉరుములతో భారీ వర్షం కురిసింది. ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కొట్టుకపోయిన ఇంటిపై కప్పులు వివరాలకు వెళితే పత్తిపాక గ్రామానికి చెందిన గజ్జి అశోక్, శ్రీనివాస్, గజ్జి సరోజన, గజ్జి సందీప్ వ్యక్తుల ఇంటిపై ఉన్న సిమెంట్ రేకులు గాలి దాటికి ఎగిరి 100 గజాల దూరంలో విచ్చలవిడిగా పడిపోయాయి. కరెంటు తీగలు తెగిపడడం దీంతో కుటుంబ సభ్యులు భయంతో పరుగున బయటకు వచ్చి గాలి వర్షంతో కుటుంబంలోని సభ్యులు పిల్లలు బిక్కుబిక్కుమని వర్షంలో ఉండి పోయారు. చాలా ఆస్తి నష్టం జరిగిందని దుఃఖించారు అంతేకాకుండా కట్టుకున్న బట్టలు నిత్య వసరమైన వస్తువులు ఎలక్ట్రిక్ వస్తువులు ప్రతిదీ కూడా వర్షానికి తడిసి ముద్దయింది అకాల వర్షంతో ఇంటి పైకప్పులు కొట్టుకుపోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## వనపర్తిలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్



**వనపర్తి నేటిధాత్రి :**
వనపర్తి పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ ప్రారంభం అయింది .ఉదయం 7 గంటల నుండి ఓటర్లు బారులు తీరి తమ ఓటును వినియోగించుకుంటున్నారు. సిఆర్పిఎఫ్ స్పెషల్ పోలీస్ బలగాలతో గట్టి బందోబస్తు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో ఒకేషనల్ భవనంలో పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చురాం ఉదయం ఏడు గంటలకే లైన్లో ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులు



**వీణవంక, (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం హుజురాబాద్ నియోజకవర్గం లోని సొంత గ్రామం వీణవంక లోని ప్రభుత్వ పాఠశాలలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, భార్య శాలిని తోపాటు కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కౌశిక్ రెడ్డి తల్లిదండ్రులు సాయినాథరెడ్డి,శైలజ సోదరుడు కార్తీక్ రెడ్డి ,సంతోషిని దంపతులు ఓటు వేశారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## ఓటు వేసిన కలెక్టర్, అదనపు కలెక్టర్

వనపర్తి నేటిధాత్రి :
వనపర్తి మరి కుంటలో పోలింగ్ బూత్‌లో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తేజస్ నందాలాల్ ప వార్ లోకల్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఓటు వేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కు ఉన్నవారు చాలా స్వేచ్ఛగా ఓటు వేయాలని ఒక ప్రకటనలో కోరారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ భూపాలపల్లి నందు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మీరు వేసే ఓటు దేశ ప్రజల భావితరాల భవిష్యత్తు కోసమని గుర్తు పెట్టుకోవాలని, మీరు వేసే ఒక్క ఓటు దేశ భవిష్యత్తు నిర్ణయిస్తుందని కాబట్టి ఒకసారి ఆలోచించి మీ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని కోరారు. బీఆర్ఎస్



పార్టీ వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కొత్తగూడెం జీఎం దంపతులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు. సతీ సమేతంగా గవర్నమెంట్ హై స్కూల్ చుంచుపల్లి కొత్తగూడెం ఏరియా నందు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరాం, ఐ.ఆర్.ఎస్. ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని ఇచ్చిన సందేశాన్ని అందరూ పాటించాలని, జీఎం వారియొక్క ఓటు హక్కును వినియోగించుకుంటూనే ప్రతి ఒక్కరు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మరియు అత్యవసర విధులకు హాజరవుతున్న ఉద్యోగులు ప్రీ షిఫ్ట్, మొదటి బదిలీ వారు డ్యూటీ అనంతరం అలాగే జనరల్ షిఫ్ట్,



సెకండ్ షిఫ్ట్ వారు విధులకు హాజరు కాకముందే వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకొని డ్యూటీలకు హాజరు కావలసిందిగా సూచించడం జరిగింది.

## ఎన్నికల సరళిని పరిశీలించిన ఎంపి అభ్యర్థి మాలోత్ కవిత



**నర్సంపేట, నేటిధాత్రి :**
మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల దృశ్య నర్సంపేట పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళిని మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోతు కవిత పరిశీలించారు.ఈ ఈ సందర్భంగా ఓటింగ్ జరిగే విధానాన్ని ఆమె అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరు గ్యారెంటీల అమలు చేయకపోగా నేడు మరో మోసపూరిత గ్యారెంటీలతో ఎన్నికల్లో నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు.గత ఎన్నికల్లో మోసపోయిన ప్రజలు ఇప్పుడు జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని ఎంపీ అభ్యర్థి కవిత తెలిపారు.


ఆమె వెంట బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట నారాయణ, బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ యువజన అధ్యక్షుడు రాయిడి దుశాంత్ రెడ్డి, కౌన్సిలర్ గందె రజిత చంద్రమౌళి, నాగిశెట్టి పద్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు తడిసి ముద్దయిన వరి ధాన్యం

**గణపురం, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రం లో గణపురం పిఎసిఎస్ కొనుగోలు కేంద్రం వద్ద గోరంటల శేషగిరిరావు 12 ఎకరా లు కౌలు రైతు వరి ధాన్యాన్ని ఆరబోశారు ఆదివారం సాయంత్రం గాలి దుమారం తో ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షం పడడం వల్ల వరదకు వరి ధాన్యం తడిసి ముద్దాయి



కొట్టుకుపోయింది కౌలు చేసిన రైతు వర్షములో వెళ్లి చూడగా వరి ధాన్యం చెల్లా చెదురై కొట్టుకపోతుండగా లబోదిబో అంటూ బోరున విలపించాడు కౌలు చేసిన పెట్టుబడి చేతికి అందినట్టే అంది



అందకుండా పోయింది అంటూ కౌలు రైతు ప్రభుత్వము ఆదుకోవాలన ఆయన వేడుకున్నారు

## ఆదర్శంగా నిలుస్తున్న వృద్ధులు, దివ్యాంగులు

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంట గ్రామపంచాయతీలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో వయోవృద్ధులు, దివ్యాంగులు నడవలేని స్థితిలో ఉన్న కూడా వీల్ చైర్ లో వచ్చి తమ ఓటుహక్కుని వినియోగించుకున్నారు. అవయవాలు సరిగా లేకపోయినా, వయసు మీద పడి శరీరం సహకరించకపోయినా, ఎండ తీవ్రత ఎంతగానో ఉన్న అన్నింటిని ఓర్చుకుని తమ కర్తవ్యాన్ని పూర్తి చేసి నేటి యువతరానికి, ప్రజలందరికీ ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. యువతరం ఇది గమనించి భావితరాలకు ఓటు హక్కు ఎంత ముఖ్యమో తెలియజేయాలని చెప్పకనే చెబుతున్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు

**గణపురం, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం బుద్ధారం గ్రామానికి చెందిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారి సతీమణి గణపురం జడ్పిటిసి గండ్ర పద్మ తో కలిసి వారి స్వగ్రామం బుద్దారం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో బూత్ నంబర్ - 216 లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజలంతా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. అంతకుముందు గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని సహిత



రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గణపురం మండల పరిషత్ వైస్ ఎంపిపి విడిదినేని అశోక్ తదితరులు ఉన్నారు.

## ఖమ్మం, మహబూబాబద్ ఎంపీ స్థానాలు గెలుస్తున్నాం

➤రాజ్యసభ సభ్యులు వద్దిరాజు ధీమా ➤కుటుంబ సమేతంగా ఖమ్మంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం, నేటిధాత్రి :**
18వ పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు స్థానాలకు జరిగిన ఎన్నికలలో ఖమ్మం ఎంపీగా నామ నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీగా మాలోత్ కవిత బీఆర్ఎస్ ఎంపీలుగా విజయం సాధిస్తారని ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం ఎన్ ఎస్ టి రోడ్ లోని డా.బీ అర్ అంబేద్కర్ కాలేజీలోని పోలింగ్ బూత్ లో కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖమ్మం ఉమ్మడి జిల్లాతో పాటు మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే రెండు స్థానాల్లోనూ బీఆర్ఎస్



పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించిన కేసీఆర్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు మద్దతు పలకనున్నారని ఆయన అన్నారు. దేశంలోనే మరే రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను అందించిన బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా మళ్లీ ప్రజా మద్దతుతో అధికారంలోకి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.

## ఓటు వేసిన వారికి ఉచిత థైరాయిడ్ పరీక్ష.!

సిరి మెడకేర్ థైరోకేర్ ప్రాంచైస్ మేనేజర్ చెట్లపెల్లి నరేందర్

**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి:**
మీ అమూల్యమైన ఓటును వినియోగించుకోండి సిరి మెడికేర్ వారి అధ్వర్యంలో థైరొకేర్ వారి సహకారంతో ఉచితంగా థైరాయిడ్ పరీక్ష చేయబడును. దీనికోసం మి ఓటు వేసిన సిరా చుక్కను చూపించ్చి ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు. ఈ పరీక్షను సిరిమెడికేర్ థైరోకేర్ సెంటర్లో చేయబడును. ఏషియన్ శ్రీదేవి మాల్ ఎదురుగా బస్టాండ్ రోడు నందు నిర్వహించబడును. ఉదయం 8గం. నుండి మ. 12గం, వరకు ఉచితంగా సోమవారము, మంగళవారము మధ్యహ్నం వరకు టి ఎస్ హెచ్ థైరాయిడ్ పరీక్ష చేయబడునని సిరిమెడకేర్ థెరాకర్ ప్రాంచైస్ మేనేజర్ చెట్లపెల్లి నరేందర్ తెలియ చేసారు. ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకొని మీ అమూల్యమైన ఓటును వినియోగించుకోగలరని మనవి. ఈ అవకాశాని థైరాయిడ్, థైరాయిడ్ కి సంబందించిన లక్షణాలు అనుమానం ఉన్నవారు చేయించుకోగలరని నరేందర్ (9849062827) తెలిపారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వినియోగించుకున్న అభ్యర్థులు


**హసన్ పర్తి, నేటిధాత్రి :**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని 65 వ డివిజన్ దేవన్న పేట లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు తమ అనుభూతిని మీడియా మిత్రులకు తెలియపరుస్తూ భారతదేశాన్ని సామ్యవాద, లౌకిక దేశంగా నిలిపేది కాంగ్రెస్ పార్టీయేనని, దేశంలో భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే కాంగ్రెస్ పార్టీకే తమ ఓటును వినియోగించామని తెలిపారు. వీరిలో వర్ధన్నపేట నియోజక వర్గ పార్లమెంట్ ఇంఛార్జి



పొలెపాక అశోక్, కలకోటి సుధాకర్, నందిపాక కుమార్, సందెల మోహన్ సందెల కోర్నెల్, చుంచు సరేష్, నందిపాక ప్రేమ్ తదితరులు ఉన్నారు.

## కౌన్సిలర్ ఇంట్లో ఎలక్షన్ ఫ్లైయింగ్ స్కాడ్ అధికారుల దాడులు

- రూ. 25000/ మద్యం సీజ్, కేసు నమోదు



సిరిసిల్ల, (నేటి ధాత్రి): సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ గుడ్ల శ్రీనివాస్ ఇంట్లో ఎలక్షన్ ఫ్లైయింగ్ స్కాడ్ అధికారులు దాడులు నిర్వహించారు. అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 25 వేల రూపాయల మద్యాన్ని సీజ్ చేసి, కౌన్సిలర్ శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కౌన్సిలర్ పై ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా కేసు నమోదు అయినట్లు సమాచారం. అంతేకాకుండా ఆయా పార్టీలకు సంబంధించిన నాయకులు, ప్రజాప్రతినిధుల ఇంట్లో ఎన్నికల అధికారులు దాడులు కొనసాగిస్తున్నారు.

## కేంద్రంలో ప్రాంతీయ పార్టీల సంకీర్ణ ప్రభుత్వం

➤గ్యారెంటీలో పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ.
➤కాంగ్రెస్ బీజేపీ పార్టీలకు ప్రజలు గుణపాఠం చెబుతారు.
➤మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య.

**రఘునాథపల్లి (జనగామ) నేటిధాత్రి:**
కేంద్రంలో ప్రాంతీయ పార్టీలతో ఏర్పడే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని తెలంగాణలో మోసపూరిత వాగ్దానాలతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. సోమవారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలా షాపురం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల్లో స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భం గా ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్‌తో కలిసి మాట్లాడుతూ బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలు ప్రజలను మభ్యపెట్టి పాలన చేశారని ఇప్పుడు రిజర్వేషన్ల పేరుతో మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కచ్చితంగా ప్రాంతీయ పార్టీలనే ఈ ఎన్నికల్లో అధికారం సాధ్యమైతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో 14 సీట్ల వరకు గెలిచే




అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రజలకు సేవ చేసే కేసీఆర్ను ప్రజలు ఎప్పుడు మర్చిపోరని కెసిఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా వ్యవహరించకుండా ఇష్టరాజ్యంగా మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన ఆరోపించారు రైతులు మహిళలు పేదలకు యువతకు నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆయన మండిపడ్డారు రైతులకు ఇచ్చిన ఒక్క హామీలు కూడా కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోలేకపోయిందని అన్నారు. మహిళలకు నెలకు 28 రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు 100 రోజుల్లో రైతులను సాగునీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలంలో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన వివరించారు తెలంగాణ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వై కుమార్ గౌడ్ బీఆర్ఎస్ మండల నాయకులు జిట్ట వీరస్వామి యాదవ్,కాబట్టి రాజయ్య యాదవ్, కోదేటి శంకర్,ముప్పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీపీ

**నిజాంపేట, నేటిధాత్రి :**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిజాంపేట మండలం ఎంపీపీ దేశెట్టి సిద్ధిరాములు తన గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు వేయాలని కోరారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా జడ్చర్ల నియెజకవర్గం రాజాపూర్ మండలం లోని చోక్కంపెట్ స్వగ్రామంలో సతిసమేతంగా బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి నిశిత రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.


## ఓటు వేసిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ లోని ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## తొలి ఓటు వినియోగించుకున్న విద్యార్థినిలు

**నిజాంపేట, నేటిధాత్రి :**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిజాంపేట మండల పరిధిలోని జడ్చెరువు తండాలో తమ తొలి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారు మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న వారందరూ తప్పనిసరిగా ఓటు వేయాలని వారు కోరారు.






# రోహిత్ శర్మ రిటైర్మెంట్!

టీ20 వరల్డ్ కప్ ముగిసిన అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. అలాగే ప్రపంచకప్‌కు ఎంపిక చేసిన జట్టులో హార్దిక్‌కు చోటు దక్కాలని సెలక్టర్లపై బీసీసీఐ ప్రత్యేక ఒత్తిడి తీసుకువచ్చిందని జాతీయ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

రోహిత్ రిటైర్మెంట్ గురించి నేషనల్ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం.. టీ20 ఫార్మాట్‌కు రోహిత్ గుడ్‌బై చెప్పనున్నాడు. మరికొన్ని రోజుల్లో టీ20 వరల్డ్ కప్ అనంతరం హిట్ మ్యాన్ ఈ నిర్ణయాన్ని వెల్లడించనున్నాడు. 2022 ప్రపంచకప్ అనంతరం రోహిత్ మూడు టీ20లే ఆడాడు. అందులో రెండు సార్లు డకౌటయ్యాడు. ఓ సెంచరీ సాధించాడు.

అయితే టీ20 వరల్డ్ కప్‌కు ప్రకటించిన భారత జట్టులో హార్దిక్ పాండ్య ఎంపికపై కెప్టెన్ రోహిత్, టీమిండియా సెలక్టర్ల జోక్యం లేదు. హార్దిక్ జట్టులో తప్పక ఉండాలని బీసీసీఐ నుంచి సెలక్టర్లపై ప్రత్యేక ఒత్తిడి వచ్చింది. భవిష్యత్తులో భారత జట్టు సారథి బాధ్యతలను ఆల్‌రౌండర్‌కు ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఫామ్‌లో లేకపోయినప్పటికీ హార్దిక్‌కు అవకాశం ఇచ్చారు.

అంతేగాక వైస్ కెప్టెన్‌గా హార్దిక్‌ను ఎంపిక చేశారు. వైస్ కెప్టెన్ పదవీ కోసం హార్దిక్‌కు బుమ్రా నుంచి గట్టిపోటీ ఎదురైంది. కానీ భవిష్యత్ కెప్టెన్‌గా ఎంపికయ్యే హార్దిక్ ఉపసారథిగా ఉండాలని భావించి జట్టును ప్రకటించారు. మరోవైపు టీ20 ఫార్మాట్‌లో రోహిత్ ఫామ్ పేలవంగా ఉంది. ఐపీఎల్‌లో హిట్ మ్యాన్ సత్తాచాటలేకపోతున్నాడు. తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నాడు.

రోహిత్ గత ఆరు మ్యాచ్‌ల్లో 6, 8, 4, 11, 4, 19 పరుగులు చేశాడు. కేకేఆర్‌పై రోహిత్ చేసిన 19 పరుగులు కూడా విమర్శలకు దారితీసింది. 24 బంతులు ఎదుర్కొన్న ఇన్నింగ్స్ ఆడాడు. అయితే ముంబై ఇండియన్స్ విభేదాల కారణంగా రోహిత్ ఆటపై దేమో అని విశ్లేషకులు అభిప్రా అయి దు టైటిళ్లు అందించిన హార్దిక్‌కు కెప్టెన్సీ ఫ్రాంచైజీ ఇచ్చిన



హిట్ మ్యాన్ స్లో జట్టులోని అంతర్గత ప్రభావం చూపిం యపడుతున్నారు. రోహిత్‌ను కాదని పగ్గాలను ముంబై విషయం తెలిసిందే.



## త్వరలో ఆ ప్లేయర్‌కు గుడి కడతారు

### మాజీ క్రికెటర్ అంబటి రాయుడు



చెన్నైలో సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీకి త్వరలో దేవాలయాలు నిర్మిస్తారని టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు అన్నాడు. ధోనీ క్రేజ్ గురించి మాట్లాడుతూ రాయుడు ఈ వ్యాఖ్యలు చేశాడు. ధోనీ చెన్నైకి దేవుడు అని, అక్కడ త్వరలో కచ్చితంగా ధోనీ పేరిట గుళ్లు ఏర్పడతాయని అన్నాడు. 42 ఏళ్ల ధోనీ ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే.

అయితే ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్ అనంతరం ధోనీ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని వార్తలు చక్కర్లు కొట్టాయి. మ్యాచ్ ముగిసిన తర్వాత అభిమానులు స్టేడియంలోనే ఉండాలని సీఎస్కే ఫ్రాంచైజీ కోరడంతో ఈ ఊహాగానాలు మొదలయ్యాయి. కానీ ధోనీ రిటైర్మెంట్ గురించి ఎలాంటి ప్రకటన చేయలేదు. మ్యాచ్ ముగిశాక సహచర ఆటగాళ్లతో కలిసి ధోని మైదానంలో తిరుగుతూ స్టాండ్స్‌లోని అభిమానులకు అభివాదం చేశాడు.


"ధోనీ గాడ్ ఆఫ్ ది చెన్నై. మరి కొన్నేళ్లలో చెన్నైలో ధోనీ దేవాలయాలు కచ్చితంగా నిర్మిస్తారని భావిస్తున్నా. రెండు వరల్డ్ కప్‌లు సాధించి భారత్‌కు ఆనందాన్ని అందించిన వ్యక్తి ధోనీ. అంతేకాదు, ఐపీఎల్ ట్రోఫీలు, ఛాంపియన్ లీగ్ టైటిళ్లు సాధించి చెన్నైకి సంతోషాన్ని అందించాడు. తన ఆటగాళ్లపై ఎంతో నమ్మకం ఉంచే సారథి అతడు. ఎల్లప్పుడూ దేశం, జట్టు, సీఎస్కే కోసం ఆడతాడు" అని రాయుడు పేర్కొన్నాడు.

ఐపీఎల్‌లో ధోనీ చెన్నై సూపర్ కింగ్స్‌తో పాటు రైజింగ్ పుణె సూపర్‌జెయింట్స్ తరపున కూడా ప్రాతినిధ్యం వహించాడు. లీగ్‌లో 263 మ్యాచ్‌లు ఆడిన ధోనీ 5218 పరుగులు చేశాడు. 24 అర్ధశతకాలు సాధించాడు. 14 సీజన్లలో సీఎస్కే జట్టును నడిపించిన ధోనీ అయిదు సార్లు జట్టును విజేతగా నిలిపాడు. కాగా, ధోనీ ఈ సీజన్‌లో వికెట్ కీపర్‌గానే బరిలోకి దిగాడు. ధోనీ స్థానంలో రుతురాజ్ గైక్వాడ్ జట్టు బాధ్యతలు అందుకున్నాడు. ఇక సీఎస్కే విషయానికొస్తే.. రాజస్థాన్ రాయల్స్‌పై నెగ్గి ప్లేఆఫ్స్ అవకాశాలు మెరుగుపర్చుకుంది. మే 18న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగే మ్యాచ్‌లో విజయం సాధించి లక్నో కంటే మెరుగైన నెట్ రన్ రేటు సాధిస్తే టాప్-4లో నిలుస్తుంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 13 మ్యాచ్‌లు ఆడిన చెన్నై 14 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది.

## ప్రపంచ అత్యుత్తమ క్రికెటర్ అతనే

### ఇర్ఫాన్ పఠాన్






స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లిపై టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ప్రశంసల జల్లు కురిపించాడు. పుష్కరకాలం నుంచి రికార్డులు బద్దలు కొడుతున్న విరాట్ కోహ్లి తన ఆటను మరింత మెరుగుపర్చుకోవడం కోసం ఇప్పటికీ ప్రయత్నిస్తూనే ఉంటున్నాడని ఇర్ఫాన్ అన్నాడు. ఆట పట్ల కోహ్లికి ఉన్న ఈ తపనే ప్రపంచ అత్యుత్తమ క్రికెటర్లలో ఒకరిగా తీర్చిదిద్దిందని కొనియాడాడు.

ఐపీఎల్-2024 సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లి అగ్రస్థానంలో కొనసాగుతూ ఆరెంజ్ క్యాప్‌ను ధరించాడు. 13 మ్యాచ్‌ల్లో 66 సగటుతో 661 పరుగులు చేశాడు. 155 స్ట్రైక్‌రేటుతో రన్స్ సాధిస్తున్నాడు. అయితే గత కొన్ని రోజులకు ముందు కోహ్లి స్ట్రైక్‌రేటుపై మాజీ క్రికెటర్లు విమర్శలు చేశారు. పవర్‌ప్లే అనంతరం కోహ్లి ఆట స్లోగా మారుతుందని, స్పిన్‌లో వేగంగా పరుగులు సాధించలేకపోతున్నాడని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సహా మరికొందరు మాజీలు కామెంట్లు చేశారు.

ఈ విమర్శలకు కోహ్లి బ్యాటుతో పాటు నోటితోనూ బదులిచ్చాడు. కామెంటరీ బాక్స్‌లో కూర్చోవడం, బరిలోకి దిగి పరిస్థితులకు తగ్గట్లుగా ఆడటం ఒక్కటి కాదని అన్నాడు. క్వానిటీ కంటే క్వాలిటీని ఇష్టపడతానని కోహ్లి ఘూటుగా రిప్లై ఇచ్చాడు. అంతేగాక ఆ తర్వాత నుంచి స్పిన్‌లో సిక్సర్లు, బౌండరీలు బాదుతూ హోరెత్తిస్తున్నాడు. దూకుడుగా పరుగులు చేస్తూ విమర్శకులకు సమాధానమిస్తున్నాడు.

దీనిపై ఇర్ఫాన్ పఠాన్ స్పందించాడు. "అందుకే కోహ్లి ప్రపంచ అత్యుత్తమ క్రికెటర్లలో ఒకరిగా నేను భావిస్తున్నా. ఎన్నో ఏళ్లు గడుస్తున్నా తన ఆటను మరింత మెరుగుపర్చుకుంటూనే ఉన్నాడు. గతంలో అతను స్వీప్ షాట్ ఆడలేదు. అయితే కోహ్లి స్వీప్ షాట్ ఆడదని, అందుకే స్పిన్‌లో స్టంప్స్, ప్యాడ్‌కు వచ్చే బంతులు ఎడ్జ్ తీసుకుంటాయని ప్రజలు విమర్శించారు. ఆ తర్వాత కోహ్లి ఏం చేశాడు? ముందుకు వచ్చి స్లాగ్ స్వీప్, నార్మల్ స్వీప్ షాట్లు ఆడుతూ స్ట్రైక్‌రేటును పెంచుకున్నాడు" అని పఠాన్ అన్నాడు. గుజరాత్, పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో స్పిన్‌లో కోహ్లి భారీ సిక్సర్లు సాధించాడు.



## వారి జీతాల్లో కోత పెట్టాలి

### సునీల్ గవాస్కర్

ఐపీఎల్ 2024 సీజన్ పూర్తవ్వకుండానే స్వదేశం వెళ్లిపోయే ఆటగాళ్లపై టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. అలా మధ్యలోనే వెళ్లే ఆటగాళ్ల జీతాల్లో కోత విధించాలని సూచించాడు. టీ20 ప్రపంచకప్ 2024 నేపథ్యంలో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు తమ ఆటగాళ్లను స్వదేశానికి రావాలని ఆదేశించింది. ఇంగ్లండ్‌తో పాటు ఇతర దేశాలు సైతం తమ ఆటగాళ్లను వెనక్కి రప్పించుకుంటున్నాయి. దాంతో ప్లే ఆఫ్స్ చేరిన జట్లు కీలక ఆటగాళ్ల సేవలను కోల్పోనున్నాయి. ఈ క్రమంలోనే ఇలా మధ్యలో వెళ్లే ఆటగాళ్ల విషయంలో ఐపీఎల్ నిర్వాహకులు పునరాలోచన చేయాలని గవాస్కర్ సూచించాడు.

'ఆటగాళ్లు తమ దేశానికి ప్రాధాన్యమివ్వడంలో తప్పు లేదు. కానీ పూర్తి సీజన్ ఆడుతామని ఫ్రాంచైజీలతో ఒప్పందాలు కుదుర్చుకొని మధ్యలోనే వెళ్లిపోవడం సరికాదు. ఆ ఆటగాళ్ల దేశం తరపున కొన్ని సీజన్లలో సంపాదించే మొత్తం కన్నా ఐపీఎల్ ద్వారా ఆర్జించే డబ్బే ఎక్కువ. మధ్యలో వెళ్లిపోయిన ఆటగాళ్ల జీతాల్లో కోత పెట్టాలి. ఈ విషయంలో ఐపీఎల్ నిర్వాహకులు ఫ్రాంచైజీలకు పూర్తి స్వేచ్ఛనివ్వాలి. ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 10 శాతాన్ని వారి బోర్డులకు కమీషన్‌గా ఇవ్వడమూ కూడా ఆపేయాలి.'అని సునీల్ గవాస్కర్ సూచించాడు.




## టీ20ల కోసం టీమిండియా కొత్త జెర్సీ..

### ఆవిష్కరించిన రోహిత్, జైషా..

ఐపీఎల్ 2024 టోర్నీ తుది దశకు చేరుకుంది. ఇప్పుడు అందరి దృష్టి టీ20 ప్రపంచకప్ టోర్నీ పైనే ఉంది. 11 ఏళ్లుగా భారత జట్టు ఒక్క ఐసీసీ కప్ కూడా గెలవలేదు. 2013లో మహేంద్ర సింగ్ ధోని నేతృత్వంలో చివరిసారిగా ఐసీసీ కప్ గెలిచింది. ఆ తర్వాత ఇప్పటి వరకు భారత జట్టు ఐసీసీ ట్రోఫీ అందుకోలేదు. ఇక 2023 వన్డే వరల్డ్ కఫ్ ఫైనల్ లో ఓటమిని ఇప్పటికీ చాలామంది జీర్ణించుకోలేకపోతున్నారు. ప్పుడు మరోసారి టీ20 ప్రపంచకప్‌కు టీమిండియా సిద్ధమైంది. ఈ టోర్నీకి సంబంధించి టీమిండియా కొత్త జెర్సీని ఆవిష్కరించారు. ఈ విషయాన్ని బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా తెలియజేసింది. ఇందులో రోహిత్ శర్మ కొత్త జెర్సీతో ఫోటో షూట్ చేస్తున్నాడు. ఆయన వెంట బీసీసీఐ కార్యదర్శి జై షా కూడా ఉన్నారు. అయితే ఈ జెర్సీని టీ20 ప్రపంచకప్‌కు టీమ్‌ఇండియా ఉపయోగించలేదు. ఇందులో రెండు మార్పులు చేయాల్సి ఉంది. అయితే ఈ మార్పుకు కారణం ఏమిటో తెలుసుకుందాం. ప్రస్తుతం విడుదల చేసిన జెర్సీలో రెండు మార్పులు ఉన్నాయి. టీమ్ ఇండియా జెర్సీని డ్రీమ్ %౧×% స్పాన్సర్ చేసింది. ఈ పేరు జెర్సీ మధ్యలో ముద్రించారు. దీనికి కిట్ స్పాన్సర్ అడిడాస్ లోగో కూడా ఉంది. ఐసీసీ టోర్నీలో జెర్సీ ముందు భాగంలో దేశం పేరు రాయాల్సి ఉంటుంది. దీనికి ఐసీసీ లోగో కూడా ఉంది. దీని కోసం, టీమ్ ఇండియా కొత్త జెర్సీపై స్పాన్సర్ డ్రీమ్ %౧×%, అడిడాస్ లోగోను వేరే చోట ముద్రించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న జెర్సీని టీ20 సిరీస్‌లో భారత జట్టు ధరించనుంది.

టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు తొలి మ్యాచ్ జూన్ 5న జరగనుంది. ఐర్లాండ్ జట్టుతో భారత్ పోరాడనుంది. ఆ తర్వాత జూన్ 9న పాకిస్థాన్‌తో హైవోల్టేజ్ మ్యాచ్ ఆడనుంది. జూన్ 12న అమెరికా, జూన్ 15న కెనడా తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ అమెరికాలోనే జరగనున్నాయి. మరోవైపు వెస్టిండీస్‌లో సూపర్ 8 రౌండ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. జూన్ 29న టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. టీ20 ప్రపంచకప్ తర్వాత టీమ్ ఇండియా జింబాబ్వేతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో టీమిండియా ప్రస్తుత జెర్సీని ధరించనుంది.

# నర్సంపేట డివిజన్ లో శాతం పోలింగ్ నమోదు

**నర్సంపేట, నేటిధాత్రి:** మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలో జరిగిన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ నర్సంపేట నియోజకవర్గ పరిధిలో గల నర్సంపేట దుగ్గొండి నల్లబెల్లి ఖానాపురం చెన్నారావుపేట నెక్కొండ మండలాలలో శాతం ఓటింగ్ నమోదు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారిని నర్సంపేట ఆర్డిఓ కృష్ణవేణి తెలిపారు. ఉదయము ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ నిమ్మ నెమ్మదిగా మొదలై ఉదయము 9 గంటల వరకు 11.02 శాతం, 11 గంటల వరకు 28.05 శాతం,మధ్యాహ్నం ఒంటి గంట వరకు 43.06 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఒంటిగంట వరకు అధిక సంఖ్యలో పాల్గొన్న ఓటర్లు ఆ తర్వాత నెమ్మ నెమ్మదిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుండి 3 గంటల వరకు కులహాలంగా సాగిన ఓటింగ్ 62.03 శాతానికి చేరుకున్నది. అయితే నెమ్మదిగా కుదురుకున్న పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు మరో తొమ్మిది శాతం నమోదయ్యి 73.01 శాతం పోలింగ్ అయ్యాయి. ఎండల తీవ్రత దృశ్య ఎలక్షన్ కమిషన్ మరో గంట సమయం పెంచడంతో ఎన్నికల పోలింగ్ పూర్తిగా ముగిసే సమయానికి శాతం ఓట్లు నమోదు అయినట్లు నర్సంపేట డివిజన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిని, ఆర్డిఓ కృష్ణవేణి ప్రకటించారు.

**ప్రశాంతంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికలు...**

మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలోని నర్సంపేట నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల జరిగే సందర్భంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నర్సంపేట డివిజన్ పోలీస్ శాఖ ఏసిపి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు చేపట్టారు అతి సమస్య త్మకమైన ప్రాంతాలలో కేంద్ర బలగాలను బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి పరిశీలించారు. డివిజన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిని నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి ఓటింగ్ శాతం వివరాలను ఓటింగ్ విధానాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత పోలింగ్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు.





# ప్రశాంతంగా పోలింగ్

▶▶ పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరిన జనం

▶▶ ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులు



**శాయంపేట, నేటిధాత్రి:**

శాయంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని క్యూలో నిలబడ్డారు వృద్ధులు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు ఉత్సాహంగా తరలివచ్చారు. 18 ఏళ్లు నిండి ఇటీవల ఓటు హక్కును పొందిన యువతీ యువకులు మొదటిసారి తమ ఓటు హక్కును వినియోగించు కున్నామని వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో వయోవృద్ధులు, దివ్యాంగులు నడవలేని స్థితిలో ఉన్న కూడా వీల్ చైర్ లో వచ్చి తమ ఓటు హక్కును వినియోగం



చేసుకు న్నారు.అంతేకాక వయసు మీద పడి శరీరం సహకరించక పోయినా,ఎండతీవ్రత ఎంతగానో ఉన్న అన్నింటిని ఓర్చుకుని తమ కర్తవ్యాన్ని పూర్తి చేసి నేటి యువతరానికి, ప్రజలందరికీ ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలుస్తు న్నారు.యువతరం ఇది గమనించి భావితరాలకు ఓటు హక్కు ఎంత ముఖ్యమో చెబుతున్నారు.మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ కందగట్ల రవి తమ ఓటు హక్కును వినియోగించు కున్నాడు.

# మండలంలోప్రశాంతంగా ముగిసిన పోలింగ్

▶▶ పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరిన జనం.


▶▶ గత ఎన్నికల్లో కన్నా ఎక్కువ శాతం పోలింగ్



**నల్లబెల్లి, నేటిధాత్రి:** మండలంలోని అన్ని గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని క్యూలో నిలబడ్డారు యువతి యువకులు, వృద్ధులు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు ఉత్సాహంగా తరలివచ్చారు. 18 ఏళ్ల నిండి ఇటీవల ఓటు హక్కును పొందిన యువతీ యువకులు మొదటిసారి తమ ఓటు హక్కను వినియోగించు కున్నామని ఆనందం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో వయోవృద్ధులు, దివ్యాంగులు నడవలేని స్థితిలో ఉన్న కూడా వీల్ చైర్ లో వచ్చి తమ ఓటు హక్కును వినియోగం చేసుకు న్నారు.ఎండతీవ్రత ఎంతగానో ఉన్న అన్నింటిని ఓర్చుకుని తమ కర్తవ్యాన్ని పూర్తి చేసి నేటి యువతరానికి, ప్రజలందరికీ ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలుస్తు న్నారు.యువతరం ఇది గమనించి భావితరాలకు ఓటు హక్కు ఎంత ముఖ్యమో చెబుతున్నారు ఎన్నికల నియమాలి ప్రకారం సాయంత్రం 6 గంటల సమయం వరకు ఓటు హక్కు వినియోగించుకునే వారిని పోలింగ్ కేంద్రాల లోపలికి పంపించి పోలింగ్ కేంద్రాల గేటులను మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో మూసి వేయడం జరిగింది ఆ తర్వాత వచ్చిన ఓటర్లు సమయ కాలం పూర్తి అవడంతో వెనుతిరిగారు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగాకపోవడంతో పోలీస్ శాఖ ఊపిరి పీల్చుకున్నారు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎన్నికల సిబ్బంది అన్ని వసతులు కల్పించడంతో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగింది.

# అకస్మాత్తుగా రోడ్డుపై కోతి

♦ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు బ్యాంకు ఉద్యోగులు మృతి



**లక్నో, నేటిధాత్రి:**

ఒక కోతి అకస్మాత్తుగా రోడ్డుపైకి వచ్చింది. దీంతో వేగంగా వెళ్తున్న ట్యాంకర్ అదుపుతప్పి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు బ్యాంకు ఉద్యోగులు మరణించారు. ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సోమవారం ఉదయం దోమ్‌గఢ్ ప్రాంతంలో మొరాదాబాద్ %-% అలీగఢ్ జాతీయ రహదారిపైకి కోతి వచ్చింది. వేగంగా వెళ్తున్న ట్యాంకర్ డ్రైవర్ సడెన్‌గా కోతిని గమనించి తప్పించబోయి కారును ఢీకొట్టాడు. ఆ కారులో ప్రయాణించిన ముగ్గురు వ్యక్తులు మరణించారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ప్రమాదంలో మరణించిన మృతులను యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ సౌరభ్ శ్రీవాస్తవ, క్యాషియర్ దివ్యాన్షు, అమిత్‌గా గుర్తించారు. బ్యాంక్ మేనేజర్, క్యాషియర్ అక్కడికక్కడే మరణించగా, తీవ్రంగా గాయపడిన అమిత్‌ను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డుపై అకస్మాత్తుగా కోతి కనిపించడం ఈ ప్రమాదానికి కారణమని చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఎన్నారై వైష్ణవి

**నర్సంపేట, నేటిధాత్రి:**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నారై పెద్ది వైష్ణవిరెడ్డి తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు.నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి పెద్ది శ్రీనివాస్ రెడ్డి కూతురు పెద్ది వైష్ణవి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి సోమవారం ఉదయం గ్రామానికి చేరుకున్నది.కాగా పార్లమెంట్ ఎన్నికల్లో పాల్గొని తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎన్నారై వైష్ణవి రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గత కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాల పట్ల అమెరికాలో చర్చలు జరుగుతున్నాయని వైష్ణవి పేర్కొన్నారు



# పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వినియోగించుకున్న అభ్యర్థులు



**హసన్ పర్తి, నేటిధాత్రి:**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని 65 వ డివిజన్ దేవన్న పేట లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు తమ అనుభూతిని మీడియా మిత్రులకు తెలియపరుస్తూ భారతదేశాన్ని సామ్యవాద, లౌకిక దేశంగా నిలిపేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని బి ఆర్ ఎస్ పార్టీ కె తమ ఓటు వేసామని ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కష్టాలు మొదలయ్యాయని ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే యోచనలో లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని అందుకే బిఆర్ ఎస్ పార్టీ కి వేశామని పలువురు తెలిపారు. వీరిలో దేవన్నాపేట బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మేకల సూదన్, ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్ గౌడ్ , మాజీ గ్రామ అధ్యక్షుడు పోలేపల్లి రాజు (మైకెల్ )టిసిపిసి డైరెక్టర్ చుంచు విజేందర్ మాజీ సర్పంచ్ చుంచు రవి యూత్ అధ్యక్షుడు సురం రాజు, సరం మనోహర్ తదితరులు ఉన్నారు.

# మోడల్ ఉమెన్స్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు



**నడి కూడ, నేటిధాత్రి:**

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఓటర్లను ఆకట్టుకునేందుకు 33వ పోలింగ్ కేంద్రం మోడల్ ఉమెన్స్ పోలింగ్ కేంద్రం సెక్టార్ అధికారి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి సందీప్ సంబంధిత అధికారులు చూడముచ్చటగా తీర్చిదిద్దడంతో సోమవారం గ్రామంలోని ఓటర్లు పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటు హక్కును వినియోగించుకునే సమయంలో చూడముచ్చటగా అన్ని హంగులతో ముస్తాబు చేయడం ఇందులో మేము ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. మోడల్ ఉమెన్స్ పోలింగ్ కేంద్రంలో ఉమెన్స్ పోలింగ్ అధికారులకు రుమాలతో ఓటర్లను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్ది మహిళా ఓటర్లకు ఒక పువ్వు ఇచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా బూతు ఉమెన్స్ పోలింగ్ అధికారులు ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ఇలా చేయడం వలన పోలింగ్ శాతం కూడా చాలా పెరిగే అవకాశాలు ఉన్నాయని ఓటర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఏపీఎం రమాదేవి. బి ఎల్ వో లు అనిత సంపూర్ణ కళావతి సి ఏ కవిత గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్, లక్నోలోని స్కూళ్లకు బాంబు బెదిరింపులు



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**

దేశంలోని పలు నగరాల స్కూళ్లు, హాస్పిటల్స్‌కు బాంబు బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా సోమవారం రెండు రాష్ట్రాల్లో 40కుపైగా స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్లలతో తనిఖీలు చేపట్టారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని సుమారు 37 పాఠశాలలకు సోమవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఆయా స్కూళ్లకు బెదిరింపు ఈ మెయిల్స్ వచ్చినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆయా స్కూళ్లలోని విద్యార్థులు, సిబ్బందిని ఇంటికి పంపివేశారు. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లు, స్నిఫర్ డాగ్స్‌తో సోదాలు చేశారు. అయితే ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కనిపించలేదని పోలీస్ అధికారి తెలిపారు. బాంబు బెదిరింపు ఈమెయిల్స్‌పై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని నాలుగు స్కూళ్లకు కూడా సోమవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇక్కడి పాఠశాలలకు కూడా ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. విద్యార్థులను వెంటనే ఖాళీ చేయించి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. ఒకే మెయిల్ అడ్రస్ నుంచి వచ్చిన బాంబు బెదిరింపు ఈమెయిల్స్‌పై సైబర్ టీమ్, ఏటీఎస్ బృందాలు దర్యాప్తు చేస్తున్నాయని పోలీస్ అధికారి వెల్లడించారు.

# పోలింగ్ కేంద్రాలకు పరిశీలించిన డిసిపి రవీందర్

♦ పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

**నర్సంపేట, నేటిధాత్రి:**

పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వరంగల్ ఈస్ట్ జోన్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ రవీందర్ నర్సంపేట నియోజకవర్గంలో మహేశ్వరం, లక్నేపల్లి,నర్సంపేటలో గల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.పోలింగ్ జరుగుతున్న సరళిని పరిశీలించారు.ఓటింగ్ విధానం ఏ విధంగా జరుగుతున్నాయి అని సంబంధిత ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ సజావుగా జరిగేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులకు సహకరించాలని ఓటర్లను సూచించారు.అనంతరం నర్సంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ కార్యక్రమాలలో ఏసిపి కిరణ్ కుమార్,సీఐలు,ఎస్సైలు,పాల్గొన్నారు.



**♦ పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు**

పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ అధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు సమాచారం సేకరించినట్లు ఏసిపి కిరణ్ కుమార్ తెలిపారు.అతి సమస్యాత్మకంగా ఉన్న కొన్ని గ్రామాలలో అదనపు బందోబస్తు చర్యలు చేపట్టినట్లు ఏసిపి పేర్కొన్నారు.

# పురుగులమందు తాగి వ్యక్తి మృతి

**లక్షెట్టిపేట మంచిర్యాల, నేటిధాత్రి:**

మండలంలోని సత్యసాయి నగరులో రాథోడ్ భీంరావు అనే 38సంవత్సరాల వ్యక్తి ఆదివారం సాయంత్రం పంటకు కొట్టే పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకుని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతిచెందాడు. మృతుడి స్వస్థలం కొమురంభీమ్ జిల్లా కొత్తపల్లి గ్రామం. గత కొన్ని సంవత్సరాల క్రితం సత్యసాయినగర్ కు చెందిన దేవికతో వివాహం కాగా ఇద్దరు పిల్లల సంతానం కలరు. మృతుడు స్వగ్రామంలో మద్యం తాగి తిరగడంతో అక్కడి నుండి లక్షెట్టిపేటలో పనిచేసుకొని బ్రతకాలి కొన్ని సంవత్సరాల క్రితం వచ్చి కూలి పని చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మృతుడు ఇక్కడికి వచ్చాక కూడా మద్యం అలవాటు మనకపోవడంతో తరచు భార్యాభర్తల మధ్య గొడవ జరిగేది. చాలాసార్లు పెద్దమనుషులు పంచాయిపెట్టి భార్యాభర్తలు నచ్చజెప్పి మంచిగా సంసారం చేసుకోమని చెప్పేవారు. అయిన త ప్రవర్తన మారలేదు. గత మూడు నెలల క్రితం కూడా బాగా తాగి ఇంటికిరావడంతో భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. ఈనెల 1వ తారీకున తన భార్యను కాపురానికి పంపాలని అత్తగారింటికి వెళ్లగా భార్యతో పాటు ఆమె తమ్ముళు జాదవ్ సంతోష్, జాదవ్ సంతోష్, జాదవ్ శ్రీనివాస్ అనే ముగ్గురు మృతుడిపై దాడిచేసి కొట్టడంతో అప్పటినుండి ఆయన తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లిరాథోడ్ జంగుబాయి పిర్యాదు మేరకు ఎస్సై-2 రామయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ముంబైలో 22.14 కిలోల స్మగుల్డ్ బంగారం జప్తు

**ముంబై, నేటిధాత్రి:**

ముంబైలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో మూడు రోజులుగా నిర్వహించిన తనిఖీల్లో పలువురు ప్రయాణికుల నుంచి రూ. 13.56 కోట్ల విలువైన 22.14 కిలోల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకూ మూడు రోజుల పాటు కస్టమ్స్ అధికారులు తనిఖీలు జరిపారు. ఈ తనిఖీల్లో బంగారం స్మగ్లింగ్ చేస్తున్న 11 మంది ప్రయాణికులు పట్టుబడ్డారు. బంగారం అక్రమంగా రవాణా చేస్తున్నందుకు వీరిపై 20 కేసులు నమోదు చేసినట్లు కస్టమ్స్ అధికారులు చెప్పారు. బంగారం కడ్డీలను ప్రయాణికులు తమ లోదుస్తులు, దుస్తులు, కార్డ్ బోర్డ్ షీట్, బెల్ట్ తదితర వస్తువుల్లో దాచి అక్రమంగా తరలించడానికి ప్రయత్నించారన్నారు. ఒక ప్రయాణికురాలు బురా?లో, మరొకరు లోదుస్తుల్లో దాచి పెట్టారని కస్టమ్స్ అధికారులు తెలిపారు. మరొక ప్రయాణికుడు మలద్వారం వద్ద మైనం రూపంలో బంగారం దాచి తరలిస్తూ దొరికి పోయాడని చెప్పారు.



# రెడ్ లిప్‌స్టిక్‌పై నార్త్ కొరియాలో నిషేధం



**ప్యోంగ్యాంగ్, నేటిధాత్రి:** ఉత్తర కొరియా లో కఠిన చట్టాలు అమలులో ఉన్నాయి. ఫ్యాషన్ అంశంలో కూడా వాటిని పాటిస్తున్నారు. కాస్మటిక్స్ యూజర్స్‌కు పెనాల్టీ విధిస్తున్నారు. ఎరుపు రంగు లిప్‌స్టిక్ పై ఉత్తర కొరియాలో తాజాగా నిషేధం విధించారు. నిజానికి ఎరుపు రంగుకు కమ్యూజినంతో లింకు ఉన్నా.. ఆ రంగు లిప్‌స్టిక్‌ను నార్త్ కొరియా బ్యాన్ చేయడం గమనార్హం. ఎక్కువగా మేకప్ వేసుకున్నవాళ్లను నార్త్ కొరియన్లు పట్టి ంచుకోరు. మేకప్ వేసుకో వడాన్ని పశ్చిమ దేశాల సంస్కృతిగా ఉత్తర కొరియన్లు భావిస్తున్నారు. ఎరుపు రంగు లిప్‌స్టిక్ వేసుకున్నవాళ్లు ఎక్కువ అట్రాక్టివ్‌గా కనిపిస్తారని కొరియన్లు భావిస్తున్నారు. ఇది ప్రభుత్వ వైఖరికి విరుద్ధమన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మహిళలు సాదాసీదాగా ఉండాలన్న ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకం అన్న విధానాన్ని పాటిస్తున్నారు. అందుకే అక్కడి చట్టాల ప్రకారం.. మహిళలు అతి తక్కువ స్థాయిలో మేకప్ ధరించాల్సి ఉంటుంది. రెడ్ లిప్‌స్టిక్ ఒక్కటే కాదు.. వ్యక్తిగతంగా అందంగా కనిపించాలన్న అంశాలపై ఉత్తర కొరియాలో అనేక ఆంక్షలు ఉన్నాయి. ఇటీవల కాలంలో కిమ్ జాంగ్ ఉన్ సర్కారు అనేక కాస్మటిక్ వస్తువులను బ్యాన్ చేసింది. మహిళలు స్కిన్నీ, బ్లూ జీన్స్ వేసుకోరాదు. బాడీ పియర్సింగ్, హెయిర్‌స్టయిల్స్, ముల్లెట్స్, పొడుగైన కురులు ఉండరాదు. కేవలం సర్కారు అనుమతి ఇచ్చిన హెయిర్ స్టయిల్స్‌లో మాత్రమే మహిళలు, పురుషులు కనిపిం చాల్సి ఉంటుంది. కొన్ని సిద్ధాంతపరమైన ఆంక్షలు కూడా నార్త్ కొరియాలో ఉన్నాయి. బ్లాక్ ట్రెంచ్ కోట్లను ధరించరాదు. ఎందుకంటే కిమ్ వేసుకున్న స్టయిల్ డ్రెస్సులను మరొకరు వేసుకోరాదు. తనను ఎవరూ కాపీ కొట్టరాదన్న అభిప్రాయాన్ని కిమ్ వ్యక్తం చేశారు. ఫ్యాషన్ విషయంలో ఎవరు ఎలా ఉంటున్నారో పర్యవేక్షించేందుకు ప్రత్యే క పోలీసులు బృందాలు నిఘా పాటిస్తుంటాయి. ఒకవేళ ప్రజలు ఎవరైనా ఆ ఆంక్షలను ఉల్లంఘిస్తే, వాళ్లు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆడవాళ్లు బ్లూ జీన్స్ వేసుకు ంటే వాళ్లకు శిక్ష తప్పదు. కొన్ని సందర్భా ల్లో ఫైన్ వేస్తారు. కొన్ని సందర్భాల్లో వాళ్ల దుస్తుల్ని చింపేస్తారు. దీని వల్ల వాళ్లు మరోసారి ఆ డ్రెస్సు వేసుకోరన్న అభిప్రాయం ఉన్నది.

# రక్షణ మంత్రిని తొలగించిన పుతిన్



**మాస్కో, నేటిధాత్రి:** కొన్ని రోజుల క్రితం అయిదోసారి రష్యా దేశాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వ్లాదిమిర్ పుతిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రక్షణ మంత్రి సెర్గీ షోయిగును ఆ పదవి నుంచి తొలగించారు. 68 ఏళ్ల షోయిగు 2012 నుంచి రక్షణ మంత్రిగా చేశారు. అయితే ప్రస్తుతం ఆయన్ను రష్యా సెక్యూర్టీ కౌన్సిల్ సెక్రటరీగా నియమించనున్నారు. షోయిగు స్థానంలో డిప్యూటీ ప్రధాని ఆండ్రే బెలసోవ్‌ను రక్షణ మంత్రిగా నియమిస్తున్న రష్యా పార్లమెంట్ పేర్కొన్నది. రక్షణ మంత్రి ఇన్నోవేటివ్‌గా ఉండాలని క్రెమ్లిన్ అభిప్రాయపడింది. శక్తివంతమైన సెక్యూర్టీ కౌన్సిల్ కీలక పదవిలో నిఖోలోయ్ పత్రుసేవ్ ఉన్నారు. అయితే ఆయన్ను ఆ స్థానం నుంచి తొలగించిన షోయిగును నియమించాలని పుతిన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పత్రుసేవ్‌కు ఏ పదవి ఇస్తారో ఇంకా స్పష్టంగా తెలియదు. రక్షణ మంత్రి షోయిగు, పుతిన్ ఒకప్పుడు సైబీరియాలో ఫిషింగ్‌కు వెళ్లేవాళ్లు. అయితే ఎటువంటి మిలిటరీ బ్యాక్‌గ్రౌండ్ లేని షోయిగుకు రక్షణ మంత్రి బాధ్యతలను అప్పగించారు. ప్రొఫెషనల్‌గా ఆయన సివిల్ ఇంజినీర్. 1990 దశకంలో ఆయన ఎమర్జెన్సీ, డిజాస్టర్ శాఖ మంత్రిగా చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన తర్వాత రక్షణ మంత్రిగా షోయిగు పూర్తి స్థాయిలో బాధ్యతల్ని నిర్వర్తించారు.



# కేరళలో పేలిన రెండు ఐస్ క్రీం బాంబులు

**తిరువనంతపురం, నేటిధాత్రి:** కేరళలో ఇవాళ బాంబు పేలుడు ఘటన చోటుచేసుకున్నది. కన్నూరులోని అంచర్కాండిలో ఈ ఘటన జరిగింది. తెల్లవారుజామున 3 గంటలకు రోడ్డుపై వేసిన రెండు ఐస్‌క్రీమ్ బాంబులు పేలాయి. ఐస్ క్రీం షేప్‌లో ఉన్న కంటేనర్‌తో చేసిన పేలుడు పదార్థాలను ఐస్ క్రీం బాంబు అని పిలుస్తారు. అయితే ఆ బాంబు పేలుళ్లకు పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేసేందుకు విచారణాధికారులు వెళుతున్నారు. ఇటీవల కాలం కన్నూరులో సీపీఎం, బీజేపీ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికంగా ఓ ఆలయంలో భక్తులకు ఇచ్చిన కానుకల అంశంలో రెండు పార్టీల మధ్య వివాదం నడుస్తున్నది. ఉద్రిక్తల నేపథ్యంలో పోలీసుల పహారా పెంచేశారు. పోలీసు క్యాంపునకు కొన్ని మీటర్ల దూరంలోనే పేలుడు ఘటన జరిగింది.

# కేజ్రీవాల్‌కు 'సుప్రీం'లో ఊరట..!


## పిటిషన్‌ను తోసిపుచ్చిన కోర్టు..!





**ఢిల్లీ, నేటిధాత్రి:** ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కి సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. కేజ్రీవాల్‌ను సీఎం పదవి నుంచి తప్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. కేజ్రీవాల్‌ని సీఎం పదవి నుంచి వైదొలగాలని అడిగే చట్టపరమైన హక్కు లేదని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. కాంతి భాటీ అనే వ్యక్తి ఏప్రిల్‌లో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను విచారించేందుకు హైకోర్టు నిరాకరించింది. దాంతో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. పదవిలో కొనసాగాలా? వద్దా? ఆయన వ్యక్తిగత విషయమని కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఏదైనా తీవ్రమైన పరిస్థితులుంటే ఎల్‌జీ వీకే సక్సేనా చర్యలు తీసుకుంటారన్న కోర్టు.. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. పిటిషన్‌కు అర్హత లేదని పేర్కొంది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే, అరెస్టు తర్వాత సైతం ఆయన పదవిలో కొనసాగుతూ వస్తున్నారు. ఇటీవల ఆయనకు సుప్రీంకోర్టు లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో 21 రోజుల మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. జూన్ 2న జైలులో మళ్లీ లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది.

# పాత బస్తీలో పేలిన బైక్ పెట్రోల్ ట్యాంకర్




హైదరాబాద్, నేటిధాత్రి: పాతబస్తీలోని భవానీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో టూ వీలర్ పెట్రోల్ ట్యాంక్ పేలడంతో పది మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను సమీప ప్రైవేట్ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మొఘల్ పురా అస్లా ఫంక్షన్ హాలు సమీపంలో రోడ్డుపై వెళుతున్న బైక్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బైక్ మీద ప్రయాణిస్తున్న వెంటనే వాహనం నిలిపేశారు. మంటలు ఆర్పివేసేందుకు స్థానికులు గుమిగూడగానే పెట్రోల్ ట్యాంకు ఒక్కసారిగా పేలిపోయింది. ఈ సమాచారం తెలుసుకున్న భవానీ నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద కారణాలను అడిగి తెలుసుకున్నారు.

# ముంబైలో దుమ్ము తుఫాన్

**ముంబై, నేటిధాత్రి:** ముంబైలో ఇవాళ మధ్యాహ్నం భారీ ఎత్తున దుమ్ము తుఫాన్ వచ్చింది. దీంతో ఆకాశం నల్లగా మారిపోయింది. మధ్యాహ్నం 3 గంటల సమయంలో.. ముంబైలో దుమ్ము విపరీతంగా లేచింది. వెదర్‌లో ఆకస్మికంగా వచ్చిన మార్పులతో.. నగరంలో ట్రాఫిక్ స్తంభించిపోయింది. కొన్ని ప్రాంతాల్లో బలమైన గాలులు వీచాయి. కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఘాట్‌కోపర్, బంద్రా కుర్లా, ధారావి ప్రాంతాల్లో వాతావరణం భీకరంగా మారింది. పాల్ఘర్, థానే ప్రాంతాల్లో మెరుపులు, ఉరుములతో కూడిన వర్షం పడింది. ఆ ప్రాంతంలో గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. కొన్ని ప్రాంతాల్లో భీకర గాలుల వల్ల చెట్లు నేలకూలాయి. ఆరోలి సెక్టర్ 5 ఏరియాలో ఉన్న రోడ్డుపై ఓ భారీ వృక్షం పడిపోయింది. దీని వల్ల అక్కడ ట్రాఫిక్ నిలిచిపోయింది.



# తెరుచుకున్న బద్రీనాథ్ ఆలయం



**డెహ్రాడూన్, నేటిధాత్రి:** ప్రముఖ పుణ్యక్షేత్రం బద్రీనాథ్ ఆలయ తలుపులు తిరిగి తెరుచుకున్నాయి. శీతాకాల సీజన్‌లో మూసివేసిన ఆల యాన్ని 6 నెలల తర్వాత ఆదివారం తిరిగి ప్రారంభి ంచారు. చార్‌ధామ్ యాత్రలో భాగమైన బద్రీనాథ్, కేదార్ నాథ్, యమునోత్రి, గంగోత్రి ఆలయాల్లో అక్షయ తృతీయ సందర్భంగా పూజలు చేసి భక్తుల దర్శనానికి అనుమతి ఇచ్చారు. బద్రీనాథ్ ఆలయ దర్శనం కోసం శనివారం సాయంత్రం వరకు ఆన్‌లైన్‌లో 7.37 లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నారు.






# డేట్స్ ఖాళీ లేవు!

కన్నడ సోయగం రష్మిక మందన్న తారాపథంలో దూసుకుపోతున్నది. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో వరుసగా భారీ సినిమాలతో బిజీబిజీగా మారింది. మరో ఏడాది పాటు ఈ అమ్మడి డేట్స్ ఖాళీ లేవు అంటున్నారు. ప్రస్తుతం రష్మిక చేతిలో ఆరు సినిమాలున్నాయి. వీటి షూటింగ్స్ మొత్తం పూర్తి కావడానికి ఏడాదికిపైగా సమయం పడుతుందంటున్నారు. దాంతో ఈ భామ డేట్స్ కావాలంటే మరో ఏడాది పాటు ఆగాల్సిందే. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో పుష్ప-2, రెయిన్‌బో, గర్ల్‌ఫ్రెండ్, కుబేర చిత్రాల్లో నటిస్తున్నది. 'పుష్ప-2' చిత్రీకరణ తుదిదశకు చేరుకోగా..మిగిలిన మూడు చిత్రాలు షూటింగ్స్ జరుపుకుంటున్నాయి. ఇక బాలీవుడ్‌లో 'యానిమల్' బ్లాక్‌బస్టర్ విజయంతో ఈ సొగసరికి అవకాశాలు వెల్లువెత్తున్నాయి. 'సికిందర్' సినిమాలో సల్మాన్‌ఖాన్‌తో జోడీ కట్టబోతున్నది. విక్కీకౌశల్‌తో 'ఛావా' సినిమాలో నటిస్తున్నది. హిందీలో మరికొన్ని ఆఫర్లొచ్చినా ..డేట్స్ ఖాళీ లేని కారణంగా రష్మిక అంగీకరించలేదని అంటున్నారు. మొత్తంగా చూస్తే మరో ఏడాది పాటు రష్మిక మందన్న డేట్స్ దొరకడం కష్టమేనని ఫిల్మ్‌సర్కిల్స్‌లో వినిపిస్తున్నది.

# హత్య కేసు పరిశోధనలో

## పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా పాయల్ రాజ్‌పుత్



ఆర్.ఎక్స్ 100' 'మంగళవారం' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది పాయల్ రాజ్‌పుత్. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'రక్షణ'. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో ప్రణదీప్ ఠాకూర్ తెరకెక్కిస్తున్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు. 'క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ కథాంశమిది. పాయల్ రాజ్‌పుత్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తుంది. గత చిత్రాలకు పూర్తి భిన్నంగా ఆమె పాత్ర సాగుతుంది. ఒక హత్యా నేరానికి సంబంధించిన పరిశోధనలో ఎలాంటి మలుపులు చోటుచేసుకున్నాయనేది ఆసక్తిని రేకెత్తిస్తుంది. నటిగా పాయల్ రాజ్‌పుత్‌కు కొత్త ఇమేజ్‌ను తీసుకొచ్చే చిత్రమిది' అని దర్శకుడు తెలిపారు. రోషన్, మానస్, రాజీవ్ కనకాల, వినోద్‌బాల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అనిల్ బండారి, సంగీతం: మహతి స్వరసాగర్, నిర్మాతలు: ప్రకాష్ జోసెఫ్, రమేష్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్: శరద్‌వాఘ్రే, నిర్మాణం, దర్శకత్వం: ప్రణదీప్ ఠాకూర్.




# వివాదంలో కరీనాకపూర్ పుస్తకం..

## ఆ పదం ఎందుకు ఉపయోగించారో చెప్పండి

అగ్ర కథానాయిక కరీనాకపూర్ రాసిన 'కరీనాకపూర్ ఖాన్స్ ప్రెగ్నెన్సీ బైబిల్' పుస్తకం వివాదాల్లో చిక్కుకుంది. ఈ పుస్తకం టైటిల్ ఓ వర్గం ప్రజల మనోభావాలను కించపరిచేలా ఉందంటూ మధ్యప్రదేశ్‌కు చెందిన న్యాయవాది క్రిష్టోఫర్ ఆంథోని అక్కడి హైకోర్టులో కేసు వేశారు. బుక్ టైటిల్‌లో 'బైబిల్' అనే పదాన్ని ఉపయోగించడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. "బైబిల్' ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్ల పవిత్రగ్రంథం. పబ్లిసిటీ కోసం కరీనాకపూర్ 'బైబిల్' పేరును వాడుకుంటోంది. వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాలి' అని క్రిష్టోఫర్ ఆంథోని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిని పరిశీలించిన న్యాయస్థానం కరీనాకపూర్‌తో పాటు పుస్తక ప్రచురణ సంస్థకు నోటీసులు జారీ చేసింది. కరీనాకపూర్ రాసిన ఈ పుస్తకం 2021లో విడుదలైంది. ఆ సమయంలో క్రిష్టోఫర్ ఆంథోని క్రింది కోర్టులలో వేసిన పిటిషన్స్ చెల్లలేదు. ఈ నేపథ్యంలో ఆయన తాజాగా మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. టైటిల్‌లో 'బైబిల్' పదాన్ని ఎందుకు ఉపయోగించాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలని కోర్టు నోటీసుల్లో పేర్కొంది. గర్భిణులు పాటించాల్సిన ఆహార నియమాలు, ఫిట్‌నెస్ సీక్రెట్స్‌తో పాటు శారీరక, మానసిక సమస్యలను ఎలా అధిగమించాలనే విషయాలను చర్చిస్తూ కరీనాకపూర్ ఈ పుస్తకాన్ని రచించారు.

# ఆస్కార్ శతాబ్ది ఉత్సవాలకు 4వేల కోట్లు!




ప్రపంచ సినిమాలో ఆస్కార్ పురస్కారాలను తలమానికంగా భావిస్తారు. వివిధ దేశాలకు చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు ఆస్కార్‌ను గెలుచుకోవడం తమ లైఫ్‌టైమ్ డ్రీమ్‌గా చెప్పుకుంటారు. అంతటి పేరుప్రఖ్యాతులు కలిగిన ఆస్కార్ పురస్కారాల శతాబ్ది ఉత్సవాల కోసం సన్నాహాలు మొదలయ్యాయి. 2028లో నిర్వహించనున్న ఆస్కార్ అవార్డుల వందో వేడుక కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆస్కార్ కమిటీ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా 500 మిలియన్ డాలర్లను (దాదాపు నాలుగువేల కోట్లు) సేకరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే వంద మిలియన్ల డాలర్లను సేకరించామని, ప్రపంచ సినిమా చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోయేలా ఈవెంట్‌కు సన్నాహాలు చేస్తున్నామని ఆస్కార్ కమిటీ సీఈఓ బిల్ క్రామెర్ ఇటీవలే వెల్లడించారు. గత మార్చిలో 96వ ఆస్కార్ పురస్కారాల ప్రదానోత్సవం జరిగిన విషయం తెలిసిందే. 97వ ఆస్కార్ అవార్డుల వేడుక వచ్చే ఏడాది మార్చి 2న జరగనుంది.

# ఓటేసిన రాంచరణ్-ఉపాసన..

## ట్రెండింగ్‌లో విజువల్స్

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. సాధారణ ప్రజలతో పాటు సెలబ్రిటీలు, రాజకీయ ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ఉపాసన దంపతులు జూబ్లీ హిల్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన బూత్‌లో ఓటు వేశారు. అనంతరం రాంచరణ్-ఉపాసన సిరా గుర్తు చూపిస్తూ.. అందరూ ఓటు తమ హక్కు వినియోగించుకోవాలని కోరారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియో నెట్టింట వైరల్ అవుతున్నాయి. జూబ్లీహిల్స్‌లో మెగాస్టార్ చిరంజీవి దంపతులు, మహేశ్ బాబు, నరేశ్, రాజేంద్రప్రసాద్, సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు నందమూరి కల్యాణ్ రామ్,



సందీప్ కిషన్, ఆదిసాయికుమార్, అనన్యనాగళ్ల, అల్లు శిరీష్, కిరణ్ అబ్బరవరం, మంచు మోహన్ బాబు, మనోజ్, విష్ణు, అక్కినేని నాగచైతన్యతోపాటు పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిసిందే.

# డబుల్ ఇస్మార్ట్‌తో రెట్టింపు ఎంటర్‌టైన్‌మెంట్ పక్కా!

రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన 'ఇస్మార్ట్ శంకర్' మాస్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'డబుల్ ఇస్మార్ట్' రాబోతున్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 15న రామ్ పుట్టిన రోజుని పురస్కరించుకొని టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా ఆదివారం కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో రామ్ ఫేస్ మాస్క్ ధరించి పవర్‌ఫుల్ మాస్ లుక్‌తో కనిపిస్తున్నారు.



# కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొత్తగా సాగాలి

- దేశంలో అనేకానేక సమస్యలపై చర్చకు సిద్ధం కావాలి
- కేంద్ర,రాష్ట్రాల సంబంధాల్లో అగాథం పూడ్చాలి
- రాష్ట్రాల హక్కులను హరించే చర్యలను పక్కన పెట్టాలి

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
మరో మూడు విడల్లో ఎన్నికలు ముగిసి, జూన్ 4న ఫలితాలు వెలువడ్డ తరవాత కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడనుంది. కొత్తగా ఏర్పాడే ప్రభుత్వం కొత్త ఆశలతో ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రధానంగా ఇప్పటి వరకు జరిగిన అనేక అవకతవకలపై వచ్చిన విమర్శలను ముందుకు పెట్టుకుని పాలనను మరింత పారదర్శకంగా ముందుకు సాగించాలి. ఇంతకాలం ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై బిజెపి ప్రభుత్వం కేంద్ర విచారణ సంస్థలను, గవర్నర్లను ప్రయోగించి, బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్న తీరును పరోక్షంగా సుప్రీం గతంలోనే హెచ్చరించింది. గవర్నర్ల తీరును సుప్రీం పలు సందర్భాల్లో ఆక్షేపించింది. ఈ క్రమంలో కేంద్రంలో ఎన్‌డిఎ కూటమి, ఇండియా కూటమిల్లో ఎవరు ప్రభుత్వం ఏర్పాటు చేసినా గతంలో చేసిన పాపాలను కడిగి వేసుకోవాలి. కొత్తగా పాలనకు శ్రీకారం చుడితేనే దేశం ముందుకు వెళ్లగలదు. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. ఇది దేశంలో ఆర్థిక భారాన్ని కలిగిస్తుందే తప్ప మరోటి కాదు. ఈ భారాన్ని తొలగించుకుంటే ఖజానాపై భారం తప్పుతుంది. అలాగే రాష్ట్రాల్లో ప్రశాంత వాతావరణం ఉంటుంది. ఇదే సమయంలో రాష్ట్రాల హక్కులకు ఇబ్బంది కలిగించే ప్రయత్నాలను ఎదుర్కోవడానికి, అధిగమించడానికి, పోరాడటానికి, ప్రతిఘటించడానికి రాష్ట్రాలు సమిష్టితో ముందుకు వెళ్లాల్సి ఉంది. అన్ని ‹ూష్ట్రాల ముఖ్యమంత్రులు ఏకం కావాల్సి ఉంది. దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సముదాయాన్ని ఏర్పాటు చేయాలి. రాష్ట్రాలకు మరిన్ని హక్కులు కల్పించేందుకు రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం లేకున్నా ఉన్న హక్కులను కాలరాయకుండా చూడాలి. ఇందుకు ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా నిబద్ధతగా పాలన చేయాలి. రాజ్యాంగబద్దంగా నడుచుకోవాలి. ఇది జరగాలంటే రాజకీయాల హద్దులు దాటి ఐక్యంగా కలిసి రావాల్సి ఉంటుంది. ప్రస్తుత రాజకీయ వాతావరణం దృష్ట్యా, భావసారూప్యత కలిగిన రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి రావడం, ఐక్య ఫ్రంట్ ఏర్పాటు చేయడం చాలా ముఖ్యం. భావసారూప్యత కలిగిన రాజకీయ పార్టీలు కలిస్తేనే విజయం సాధ్యమవుతుంది. ఈ విజయమే ఈ దేశానికి, సామాజిక న్యాయం, సమానత్వం, లౌకికవాద ఆదర్శాలకు భరోసానిస్తుంది. అటువంటి విజయాన్ని సాధించేందుకు ప్రతిపక్షం చర్యలు చొరవ చూపుతుందా అన్నది చూడాలి. కమ్యూనిస్ట్ పార్టీ అన్ని సమయాలలో కేంద్ర, రాష్ట్ర సంబంధాల సమస్యను తీవ్రంగా తీసుకుని పోరాడుతోంది. గతంలో కాంగ్రెస్ అవలంబించిన్న విధానాలను బిజెపి దూకుడుగా కొనసాగించిందే తప్ప మార్పులకు శ్రీకారం చుట్టలేదు. ప్రధానంగా రాష్ట్రాల ప్రభుత్వాలను కొత్త తరహాలో కూల్చివేస్తోంది.

కేంద్రం-రాష్ట్ర సంబంధాలను ప్రజాస్వామ్యకరించడం వారి ఎజెండాలో లేదని తేలిపోయింది. రాష్ట్రాలకు హక్కుగా ఉన్న వాటి కోసం పోరాడేందుకు కాంగ్రెస్ సిద్ధం కావాలి. గతంలో ఏ ఒక్క అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తడానికి ముందుకు వచ్చినా చర్చలకు అవకాశం లేకుండా చేశారు. కేంద్రం-రాష్ట్ర సంబంధాలను ప్రజాస్వామ్యీకరించడం చాలా అవసరం. తద్వారా రాష్ట్రాల హక్కులు రక్షించబడతాయి. దేశం ఐక్యత, సమగ్రతను కాపాడేలా చూసుకోవాలి. దీన్ని పరిగణనలోకి తీసుకునే చర్యలు ఇప్పుడు దేశానికి అవసరం. భిన్నత్వంలో ఏకత్వమే మనబలం. సమాఖ్య వ్యవస్థను ధ్వంసం చేయరాదు. 1959లో సభలో మెజారిటీ ఉన్నప్పటికీ కేరళ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంతో ,కేంద్ర-రాష్ట్ర సంబంధాల అప్రజాస్వామిక స్వభావం తెరపైకి వచ్చింది. ఇకపోతే రాష్ట్రాలు విచ్చలవిడిగా అప్పులు చేయడాన్ని అడ్డుకోవాలి. అప్పులు చేసి పందేరాలు చేసే పథకాలను ఆపగలగాలి. ఇష్టం వచ్చినట్లుగా నగదు బదిలీలపై ఆంక్షలు విధించాలి. రాష్ట్రాల రుణ భారాన్ని తగ్గించడం, వారి రుణాలపై వడ్డీని తగ్గించడం, కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను పెంచడం వంటి వాటిపై సమగ్ర చర్చ చేయాల్సి ఉంది.

# ఎన్నికల సంస్కరణలు తక్షణావశ్యకం !

**నేటిధాత్రి, డెస్క్ :**
దేశవ్యాప్తంగా నాలుగోవిడత ఎన్నికలు ఉత్సాహంగా సాగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పార్లమెంట్ ఎన్నికలతో పాటు, ఎపిలో అసెంబ్లీ ఎన్నికలకు ఓటేసేందుకు ప్రజలు బారులు తీరారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రజలు ఓటేసేందుకు సొంతూళ్లకు వెళ్లడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. అయినా ఓటర్లు ఇంకా ఇల్లు విడిచి బయటకు రావాడానికి వెనకాడడం సహించరాని నేరంగా పరిగణించాలి. ఓటర్లు అంతా నూటికినూరు శాతం కాకున్నా కనీసం 90శాతం మంది ఓటేస్తేనే ప్రజల పూర్తి అభిప్రాయం తెలుస్తుంది.

ఇందుకోసం కఠిన చట్టాలను తీసుకుని రావాలి. ఓటేయడం ఖచ్చితం చేయాల్సిన ఆగత్యం వరుస ఎన్నికల్లో ఓటింగ్ శాతాలను బట్టి తెలుస్తోంది. ఇప్పటికే మూడుదశల్లో ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికల్లో కూడా 70శాతం పోలింగ్ కూడా నమోదు కాలేదు. నాలుగో విడత కూడా మందకొడిగానే పూర్తి కావచ్చింది. ప్రజలు ఎవరికి అధికారం కట్టబెట్టాలో తీర్పునిచ్చారు. మరో మూడు విడుతల్లో జూన్ 1 వరకు ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెల్లడితో ఎవరు అధికారంలోకి రాబోతున్నారో తేలనుంది. ఈ మూడు విడతల్లో అయినా మరింత ఉత్సాహంగా ఓటేసేలా ప్రజలు ముందుకు రావాలి. ఇకపోతే ఎన్నికల చట్టంలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఇన్నేళ్లుగా వస్తున్న ఓట్ల పండగలను బట్టి గమనించవచ్చు. ప్రధానంగా పటిష్టమైన ఓటురాకార్డు..పర్మినెంట్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలి. మనిషి మరణించేవారకు ఓటును ఆధార్, పాన్‌లాగా దాచుకునేలా పటిష్ఠం చేయాలి. అలాగే ఓటు వేయడం అన్నది విధిగా చేయాలి. ఇంట్లో కూర్చుని ఓటేయకపోవడాన్ని నేరంగా పరిగణించాలి. ఈ రెండూ చేస్తే కొంత మార్పు రావచ్చు. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రలోభాలను అరికట్టాలి. డబ్బుల పంపిణీ, గిఫ్టుల పంపిణీ చేస్తే పార్టీల గుర్తు రద్దు చేసేలా చేయాలి. అట్టహాసంగా సభలు పెట్టే దానిని కూడా నియంత్రించాలి. సోషల్ మీడియా, టివి రంగం అందుబాటులోకి వచ్చింది కనుక ప్రచారం పరిమితం చేయాలి. జనాలను అదేపనిగా లక్షల సంఖ్యలో తరలించి భారీ బహిరంగ సభలను నిర్వహించే పద్దతిని నిర్మూలించగలగాలి. ఎన్నికలను రాజకీయ పార్టీలు ఖరీదైనవిగా చేస్తూ పోతున్నాయి. సామాన్యులు పోటీ చేయకుండా అడ్డుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నేరస్థులు, గుండాలు, డబ్బున్న వారు మాత్రమే పోటీ చేయగలుగుతున్నారు. ఇకపోతే జనాభా నియంత్రణ కూడా ఇందులో జోడించాలి. అత్యధిక మందిని కంటున్న వారిపై ఆంక్షలు పెట్టాలి. అలాంటివారు పోటీచేయకుండా, ఓటేయకుండా చేయాలి. ఎన్నికల సంస్కరణలపై కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వం చర్చించాలి. పటిష్టమైన ఎన్నికల విధానం రావాలి. అలా వచ్చిన తరవాత ఎన్నికైన వారు ప్రజాస్వామ్య బద్దంగా నడుచుకునేలా మన వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఈ క్రమంలో ఇప్పటికైనా పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యయుతంగా చర్చలకు అవకాశం రావాలి. ప్రధానంగా కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి.




కేంద్ర,రాష్ట్రాల్లో ఏ పార్టీ ప్రభుత్వాలు ఉన్నా ప్రజాస్వామ్యం దెబ్బతినరాదు. ప్రజల తీర్పును అపహాస్యం చేయరాదు. ప్రజలిచ్చిన తీర్పును గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాపాడడంతో పాటు సంబంధాలను బలపర్చాలి. కేంద్ర,రాష్ట్ర సంబంధాలు, సమాఖ్య వ్యవస్థపై జరుగుతున్న దాడి, గవర్నర్ వ్యవస్థ ద్వారా కేంద్రం పెత్తనం చెలాయించేలా చేస్తున్న ప్రయత్నాల ను అడ్డుకునేలా చట్టాలు రావాలి. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఈ అంశాలపై చర్చ చేయాలి. ప్రాంతీయ పార్టీలు ఇవే అంశాలపై ఆందోళన చెందుతున్నాయి. దీనిపై ఉమ్మడిగా పోరాడాలన్న ప్రయత్నాలు వ్యక్తం అవుతున్నా సంఘటితం కాలేకపోతున్నాయి. ప్రాంతీయ పార్టీల మధ్య సంఘటితం కావాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా సిఎంలు ఏకాభి ప్రాయానికి రావాల్సి ఉంది.

నిజానికి గవర్నర్ వ్యవస్థను కాంగ్రెస్ బాగా భ్రష్టు పట్టించింది. దీనిని రద్దు చేయాలన్న అభిప్రాయం ఉంది. రాజకీయపార్టీలు ముందుగా ఈ విషయంలో చర్చచేయాల్సి ఉంది. మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాలుగా విభజించారు. పంచాయత్‌రాజ్ చట్టం ఆమోదించిన తర్వాత, స్థానిక స్వపరిపాలన సంస్థలకు హక్కులు ఇవ్వబడ్డాయి. వాటికి అధికారాలు కేటాయించబడ్డాయి. గ్రామాలు అభివృద్ధి చెందాలి. గ్రామాల అభివృద్ధితో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుంది. దేశంలోని గ్రామాలు, రాష్ట్రాల అధికారాలను నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న తీరు సరికాదు. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. కేంద్రం తరచూ రాజ్యాంగం నిర్వచించిన అధికార పరిధిని ఉల్లంఘిస్తోంది. కేంద్ర తన పరిధిని విస్తరించే క్రమంలో రాష్ట్రాల అధికారాలను ఆక్రమించాలని చూస్తోంది. ఇది కాంగ్రెస్ హయాంలోనూ జరిగింది. ఇప్పుడు మోడీ హయాంలో నిత్యం జరుగుతోంది. నిజానికి కేంద్ర, రాష్ట్ర సంబంధాలు బలహీనపడ్డాయి. అందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రభుత్వమే కారణమని చెప్పుకోవాలి. రాజ్యకాంక్ష విస్తరణతో రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు. జాతీయ విధానాలను తుంగలో తొక్కారు. రాష్ట్రాలన్ని కలిస్తేనే దేశం అవుతుంది. అలాంటి రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రతి దానికీ బిచ్చం ఎత్తుకునేలా పరిస్థితి తీసుకుని వచ్చారు. అలాగే రాష్ట్రాలు, స్థానిక సంస్థలను లొంగదీసుకునే ఉద్దేశ్యంతో వాటిని నిర్వీర్యం చేస్తున్నారు. కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకి రావాల్సిన నిధులు సక్రమంగా విడుదల కావాలి. ఏ పనులకు కేటాయించిన నిధులు అవి పూర్తి చేసేలా చూడాలి. రానున్న కొత్త ప్రభుత్వం రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని పార్లమెంట్ వేదికగా అన్ని అంశాలు చర్చించాలి. రాష్ట్రాలు లేవనెత్తే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పార్లమెంటులో చట్టాలను ఎటువంటి చర్చ లేకుండా ఆమోదించుకుంటున్న తీరు గత పదేళ్లుగా చూస్తున్నాం. ప్రతిపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాల్లో రాజ్‌భవన్ ద్వారా సమాంతర ప్రభుత్వాన్ని నడపాలని చూసారు. ఇలా ప్రతి అంశాన్ని చర్చించి అందుకు అనుగుణంగా మన ఎన్నికల సంఘాన్ని ,రాజ్యాంగాన్ని బలోపేతం చేసి భారత ప్రజాస్వామ్యాన్ని ఆదర్శంగా నిలపాలి.

# ప్రధాని మోడీ మతపర ప్రసంగాలు

**చర్యలకు ఇసిని ఆదేశించాలంటూ పిటిషన్**
**మెరిట్ లేదంటూ తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు**


**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
లోక్‌సభ ఎన్నికల్లో మతపరమైన విభజన ప్రసంగాలు చేయడం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉల్లంఘించారని, ఆయనపై చర్యలకు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. పిటిషన్‌లో ఎలాంటి మెరిట్ లేదని, విచారణకు అర్హమైనది కాదని జస్టిస్ సచిన్ దత్తా తీర్పునిచ్చారు. పిటిషనర్లు చేసిన ఫిర్యాదును చట్టానికి అనుగుణంగా స్వతంత్రంగా అంచనా వేసి చర్య తీసుకునే అధికారం ఎన్నికల కమిషన్‌కు అందని కోర్టు స్పష్టం చేసింది. పిటిషన్‌లో ఎలాంటి మెరిట్ లేదనందున తోసిపుచ్చు తున్నట్టు పేర్కొంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడినట్టు ముందుగానే పిటిషనర్ ఒక నిర్ణయానికి రావడం పూర్తిగా అనుచితమని కూడా కోర్టు తెలిపింది. ప్రధాన మంత్రి, ఇతర బీజేపీ నేతల విద్వేష ప్రసంగాలపై ఈసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పిటిషనర్లు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని బన్స్వారాలో ఈనెల 21న ప్రధానమంత్రి చేసిన ప్రసంగాన్ని వారు ప్రస్తావించారు. షహీన్ అబ్దుల్లా, అమితబ్ పాండే, దేబ్ ముఖర్జీ అనే ముగ్గురు హైకోర్టులో ఈ పిటిషన్ వేశారు. విద్వేష ప్రసంగాలు చేసిన రాజకీయ నేతలపై ఎఫ్ఐఆర్ నమోదుతో సహా తక్షణ చర్యలు తీసుకునేలా ఈసీఐని ఆదేశించాలని కోర్టును వారు కోరారు.

# ఉప్పల్‌లో విషాద ఘటన

**ఓటేసేందుకు వచ్చి కుప్పకూలిన మహిళ**



**హైదరాబాద్, నేటిధాత్రి :**
హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో విషాదం చోటు చేసుకుంది. ఉప్పల్‌లోని ఆంధ్ర యువతి మండలిలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నంబర్ 349లో ఓటు వేసేందుకు ఓ మహిళ వచ్చింది. ఓటు వేసిన తర్వాత పోలింగ్ కేంద్రంలోనే ఆమె కుప్పకూలిపోయారు. దీంతో హుటాహుటిన ఆమెను ఉప్పల్‌లోని టీఎక్స్ హాస్పిటల్‌కు తరలించగా, అప్పటికే గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలిని భరత్‌నగర్‌కు చెందిన గట్టు విజయలక్ష్మి(65)గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటన సోమవారం మధ్యాహ్నం 12.10 గంటలకు చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి.



# ముక్తిమార్గం ..చార్‌ధామ్ యాత్ర

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
మనదేశంలోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలో గల గంగోత్రి, యమునోత్రి, కేదారనాథ్, బద్రీనాథ్‌లను కలిపి చార్ ధామ్ అని పిలుస్తారు. ఈ ఏడాది మే10 అక్షయ తృతీయ రోజున చార్‌ధామ్ యాత్ర మొదలైంది. లక్షలాదిమంది హిందువులు ఈ యాత్రలో పాల్గొంటున్నారు. చార్‌ధామ్ యాత్ర చేసిన వారికి జననమరణ చక్రభ్రమణం నుంచి విముక్తి దొరకుతుందని నమ్మకం. కేదార్ నాథ్ జ్యోతిర్లింగ దర్శనం తర్వాత స్వామివారి అభిషేక జలం స్వీకరించిన భక్తులకు తప్పక మోక్షం సంప్రాప్తిస్తుందని చెప్తారు. బద్రీనాథ్ దామ్ సందర్శన చేసిన వారు తిరిగి గర్భప్రవేశం చెయ్యడని, ముక్తిని పొందుతాడని శాస్త్రం చెబుతోంది.

చార్‌ధామ్ ప్రయాణం వెనుకున్న కారణాలు, ఈ యాత్ర ప్రాశస్త్యం కారణంగా ప్రజలు చార్‌ధామ్ యాత్రకు ఆసక్తి చూపుతారు. ఈ యాత్ర చేయడం వల్ల జీవితానికి ఎన్నో ఆధ్యాత్మిక ప్రయోజనాలు లభిస్తాయని ప్రశస్తి. పరమాత్ముడితో అనుసంధానం చేసే యాత్రే చార్‌ధామ్ యాత్ర. తీర్థయాత్ర చేసే సంకల్పం చేశారంటేనే ఎక్కడో సాత్వికత ఉందని అర్థం. చార్ ధామ్ ఒక సుదీర్ఘ తీర్థయాత్ర. ఈ యాత్ర ఆసాంతం మనసు ఒక పవిత్ర భావనతో ఉంటుంది. ఫలితంగా సానుకూల శక్తులను ఆకర్షించగలుగుతారు. ఈ యాత్ర జీవిత లక్ష్యాలను అర్థం చేసుకోవడంలో మీకు ఎంతో తోడ్పడుతుంది. నిజానికి ఈ యాత్ర జీవన యానానికి ఒక మార్గదర్శనం వంటిది. చార్‌ధామ్ యాత్ర చేసిన వారికి జన్మజన్మలుగా వెంటాడుతున్న పాపాలు ప్రక్షాళన అవుతాయని విశ్వాసం. తెలిసీ తెలియక చేసిన అన్ని తప్పులకు ఈ యాత్ర ద్వారా మన్నింపు దొరుకుతుందని నమ్మకం. చార్ ధామ్ యాత్ర చేసి వచ్చిన వారు మరింత జాగరూకతతో ఇక జీవితంలో పాపాలు చెయ్యకుండా జీవించాల్సి ఉంటుందని నమ్ముతారు. చార్‌ధామ్ లో కేవలం దైవదర్శనం మాత్రమే కాదు, ప్రకృతిలో లీనమైన భగవద్దర్శనం జరుగుతుంది. గంగోత్రి, యమునోత్రి, కేదార్ నాథ్, బద్రీనాథ్ లలోని ప్రకృతి అందాలు ఒక అద్భుతమైన అనుభూతి ఇస్తుంది. చార్‌ధామ్ యాత్ర శరీరానికి అరోగ్యాన్ని ప్రసాధిస్తుంది. ఆయుశ్శును పెంచుతుంది. చార్‌ధామ్ యాత్ర చాలా కష్టాలకోర్చి చెయ్యవలసిన యాత్ర. ఇక్కడి వాతావరణం చాలా స్వచ్ఛంగా ఉంటుంది. పర్యావరణం కాలుష్యరహితంగా ఉంటుంది. భక్తి మనసును శుద్ధి చేస్తే అక్కడి పర్యావరణం నీళ్లు శరీరాన్ని శుద్ధి చేస్తుంది.హిందూ సంస్కృతిపై అవగాహన కోసం చాలా మంది విదేశీయులు ఈ యాత్ర కోసం మనదేశానికి వస్తుంటారు. అక్కడి ప్రజల జీవన విధానం, వారు ధరించే దుస్తులు, ఇతర నమ్మకాల గురించి తెలుసుకుంటారు. అక్కడి సమాజానికి దగ్గరగా మసలడం ద్వారా, సంస్కృతిని ఆకళింపు చేసుకోవడం ద్వారా సహజంగానే ప్రవర్తనలో పరివర్తనను స్వయంగా గుర్తించవచ్చు. ఈ పరివర్తన మన జీవితంలో గొప్ప మార్పుకు కారణం అవుతుంది.

# పన్నుల భారంతో ఆర్థికమాంద్యం

**ప్రజల్లో తగ్గుతున్న కొనుగోలు శక్తి**
**చమురు ధరలతో ఆర్థికంగా దెబ్బ**

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
యుద్దాలు, అంతర్జాతీయ పరిణమాల కారణంగా చమురు, సహజవా యువుల ధరలు విపరీతంగగా పెంచుతూ పోవడం వల్ల దేశంలో తయారీరంగం కుదేలయ్యింది. అలాగే ధరల పెరుగుదలకు కారణమయ్యిం ది. ఈ ధరలపై పన్నుల వసూళు కూడా పెంచడంతో మరింతగా ఆర్థిక రంగం కుదేవలుతూ వస్తోంది. దీనికి పరిస్కారం కనుగొనకుండా ఆదాయ మార్గం పెరిగిందన్న ధోరణిలో కేంద్రం ఉంది. ఈ చర్యల కారణంగా ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయి. కొనుగోలు శక్తి తగ్గుతోంది. వస్తూత్పత్తి పెరుగుతున్నా మార్కెట్ లేకుండా పోతోంది. దీంతో వస్తువుల ధరలు పెరిగి సామాన్యులకు అందుబాటులోకి రాకుండా పోతున్నాయి. అందువల్ల మన పన్నుల విధానాన్ని తక్షణం సమిక్షించాల్సి ఉంది.

140 కోట్ల జనాభా ఉన్న దేశానికి తగ్గట్లుగా విధానాలు ఉండాలి. నిజానికి యుద్దాల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది. తరవాత ఇజ్రాయిల్ యుద్ధం కూడా ఇదే పరిస్థితిలోకి నెట్టింది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పరిణామాల కారణంగా ధరల దాడి తప్పడం లేదు. ప్రధానంగా ఆయిల్, నూనెల ధరలు ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పెట్రో,గ్యాస్ ధరలు మున్ముందు మరింతగా పెరిగే అవకాశాలు లేవని చెప్పలేం. మంచినూనెల సరఫరా కూడా దెబ్బ తినే అవకాశం ఉన్నందున ఇప్పటికే పామ్ ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్, సోయా నూనె, వనస్పతి ధరలు కూడా పెరగడం మొదలెట్టాయి. మనదేశ చమురు ఉత్పత్తుల వినియోగంలో 85 శాతం దిగుమతులపై ఆధారపడి జరుగుతుంది. కరోనా వలన, ఇతర కారణాల వలన చమురు ఉత్పత్తుల వినియోగం తగ్గింది. కాని పెరిగిన ధరల వలన వాటికి వెచ్చించే మొత్తం మాత్రం పెరిగింది. ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించలేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మీద పెరగలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించి వేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుం ది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగు తోంది. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరు తోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్విడానికో, వారి బకాయి లను మాఫీ చేయడానికో కేంద్రంలోని ప్రభుత్వం వినియోగిస్తోంది. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతో భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూవుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. టోకు ధరల సూచి జనవరి 2021తో పోల్చితే జనవరి 2022 నాటికి 13 శాతాన్ని దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టు 9.2 శాతం కాకుండా 8.9 శాతమే ఉండబోతుందని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఒమిక్రాన్, ఉక్రెయిన్ యుద్ధం



ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూప నున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజాఉదాహరణా లు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి.

ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారులమీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతా యి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. కేంద్ర రాష్ట్రాలు విధిస్తున్న సెస్సులను తగ్గిస్తే అనేక సమస్యలకు సమాధానం లభిస్తుంది. కేంద్రం తీసుకుంటున్న నిరణయాలు ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలే తప్ప దెబ్బతీయరాదు. జిఎస్టీని సమీక్షించకుండా, పెట్రోల్ ధరలపై వ్యాట్ సమీక్షించకుండా ఎంతకాలం సాగించినా దేశం ఆర్థికశక్తిగా ఎదగదని గుర్తించాలి.

# లిప్‌స్టిక్‌పై నార్త్ కొరియాలో నిషేధం

**మేకప్‌లపైనా అక్కడ ఆంక్షలు**

**ప్యోంగ్యాంగ్, నేటిధాత్రి :**
ఉత్తర కొరియాలో కఠిన చట్టాలు అమలులో ఉన్నాయి. ఫ్యాషన్ అంశంలో కూడా వాటిని పాటిస్తున్నారు. కాస్మటిక్స్ యూజర్స్‌కు పెనాల్టీ విధిస్తున్నారు. ఎరుపు రంగు లిప్‌స్టిక్ పై ఉత్తర కొరియాలో తాజాగా నిషేధం విధించారు. నిజానికి ఎరుపు రంగుకు కమ్యూజినంతో లింకు ఉన్నా.. ఆ రంగు లిప్‌స్టిక్‌ను నార్త్ కొరియా బ్యాన్ చేయడం గమనార్హం. ఎక్కువగా మేకప్ వేసుకున్నవాళ్లను నార్త్ కొరియన్లు పట్టించుకోరు. మేకప్ వేసుకోవడాన్ని పశ్చిమ దేశాల సంస్కృతిగా ఉత్తర కొరియన్లు భావిస్తున్నారు. ఎరుపు రంగు లిప్‌స్టిక్ వేసుకున్నవాళ్లు ఎక్కువ అట్రాక్టివ్‌గా కనిపిస్తారని కొరియన్లు భావిస్తున్నారు. ఇది ప్రభుత్వ వైఖరికి విరుద్ధమన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మహిళలు సాదాసీదాగా ఉండాలన్న ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకం అన్న విధానాన్ని పాటిస్తున్నారు. అందుకే అక్కడి చట్టాల ప్రకారం.. మహిళలు అతి తక్కువ స్థాయిలో మేకప్ ధరించాల్సి ఉంటుంది.రెడ్ లిప్‌స్టిక్ ఒక్కటే కాదు.. వ్యక్తిగతంగా అందంగా కనిపించాలన్న అంశాలపై ఉత్తర కొరియాలో అనేక ఆంక్షలు ఉన్నాయి. ఇటీవల కాలంలో కిమ్ జాంగ్ ఉన్ సర్కారు అనేక కాస్మటిక్ వస్తువులను బ్యాన్ చేసింది. మహిళలు స్కిన్నీ, బ్లూ జీన్స్ వేసుకోరాదు. బాడీ పియర్సింగ్, హెయిర్‌స్టయిల్స్, ముల్లెట్స్, పొడుగైన కురులు ఉండరాదు. కేవలం సర్కారు అనుమతి ఇచ్చిన హెయిర్‌స్టయిల్స్‌లో మాత్రమే మహిళలు, పురుషులు కనిపించాల్సి ఉంటుంది. కొన్ని సిద్ధాంతపరమైన ఆంక్షలు కూడా నార్త్ కొరియాలో ఉన్నాయి. బ్లాక్ ట్రెంచ్ కోట్లను ధరించరాదు. ఎందుకంటే కిమ్ వేసుకున్న స్టయిల్ డ్రెస్సులను మరొకరు వేసుకోరాదు. తనను ఎవరూ కాపీ కొట్టరాదన్న అభిప్రాయాన్ని కిమ్ వ్యక్తం చేశారు. ఫ్యాషన్ విషయంలో ఎవరు ఎలా ఉంటున్నారో పర్యవేక్షించేందుకు ప్రత్యేక పోలీసులు బృందాలు నిఘా పాటిస్తుంటాయి. ఒకవేళ ప్రజలు ఎవరైనా ఆ ఆంక్షలను ఉల్లంఘిస్తే, వాళ్లు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆడవాళ్లు బ్లూ జీన్స్ వేసుకుంటే వాళ్లకు శిక్ష తప్పదు. కొన్ని సందర్భాల్లో వేస్తారు. కొన్ని సందర్భాల్లో వాళ్ల దుస్తుల్ని చింపేస్తారు. దీని వల్ల వాళ్లు మరోసారి ఆ డ్రెస్సు వేసుకోరన్న అభిప్రాయం ఉన్నది.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999